సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో
ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, జిడబ్ల్యూ మున్సిపల్ కమిషనర్



8 లో

సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 17 | నవంబర్ | 2024 | పేజీలు : 20

# కులగణనతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ



వరంగల్ విజయోత్సవ సభకు ఇందిరా మహిళా శక్తి సభగా నామకరణం

లక్ష మంది మహిళలతో సభ నిర్వహించబోతున్నాం

తెలంగాణ లో అసలైన ప్రతిపక్ష పాత్ర లేకుండా పోయింది

కేటీఆర్ అధికారం కోల్పోయి అసహనంతో మాట్లాడుతున్నాడు

కేటీఆర్ తప్పు చేశాడు కాబట్టే జైలుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాడు

బీఆర్ఎస్ పార్టీ అనైతికంగా సోషల్ మీడియా ను వాడుతుంది

వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉండదు

10 ఏండ్ల బీఆర్ఎస్ అభివృద్ధి పై

11 నెలల కాంగ్రెస్ అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

2 లో

## గ్రూప్ -3 పరీక్ష కు సర్వం సిద్ధం

నేటి నుంచి రెండు రోజుల గ్రూప్-3 పరీక్షలు

అరగంట ముందే కేంద్రాల గేట్లు మూసివేత

2 లో



కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితులకు

## 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

జీ.ఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

రైతుల తరపున సిఎం కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

3 లో






సారా బెల్లం గుడుంబా అరికట్టడంలో

# విఫలం!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్16,మేజర్ న్యూస్ (సూర్య):ఉన్నతాధికారుల బాధ్యతారాహిత్యం.. కింది స్థాయి అధికారులు,సిబ్బంది ఇష్టారాజ్యం వెరసి మానుకోట జిల్లాలో సారా,బెల్లం వ్యాపారం మూడు లోడులు,ఆరు సీసాలు చందాన కొనసాగుతోంది.కొన్ని మండలాల్లో వ్యాపారం కుటీర పరిశ్రమగా తయారైందనే విమర్శలు బలంగా ఉన్నాయి. గతంలో మాదిరిగా

మిగతా 4లో..

- మూడు లారీలు..ఆరు డీసీఎంలుగా వ్యాపారం
- తెల్ల బెల్లం,చక్కెర సారా తయారీ
- కుటీర పరిశ్రమలుగా సారా బట్టీలు
- అర్ధాంతరంగా తనువు చాలిస్తున్న యువత
- ఇంకా ఎంతమంది ప్రాణాలు పోవాలో?
- యువతకు ఉపాధిగా బెల్లం వ్యాపారం
- గతంతో పోలిస్తే ప్రస్తుతం రెట్టింపు వ్యాపారం
- డోర్నకల్ దుకాణాల్లో యదేచ్ఛగా అమ్మకాలు
- ఎక్సైజ్ శాఖ ఉన్నట్లా...లేనట్లా



# కులగణనతో దేశానికే రోల్ మెడల్ గా తెలంగాణ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 16: కులగణనతో దేశానికే మోడల్ గా తెలంగాణ నిలుస్తోందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీ లతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ విజయోత్సవ సభ కు ఇందిరా మహిళా శక్తి సభగా నామకరణం చేశామని చెప్పారు. లక్ష మంది మహిళలతో సభను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 19న లక్ష మంది మహిళలతో జరిగే సమావేశం ఒక చారిత్రాత్మక మీటింగ్ గా ఉంటుందన్నారు. రేవంత్ ప్రభుత్వం అన్ని రంగాలకు కొత్తగా శ్రీకారం చూడుతుందని పేర్కొన్నారు. కేటీఆర్ అధికారం కోల్పోయి అసహనంతో మాట్లాడుతున్నాడని తెలిపారు. బీ ఆర్ఎస్ వాళ్ల మాటలను మేము పట్టించు కోమన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనైతికంగా సోషల్ మీడియాను వాడుతుందని చెప్పారు. 10 ఎండ్లలో బీఆర్ఎస్ చేసిన రుణ మాఫీ కంటే వన్ ఇయ ర్ లో కాంగ్రెస్ చేసిన రుణ మాఫీనే ఎక్కవ అన్నారు. గద పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన కంటే 11 నెలలో కాంగ్రెస్ అనేక అభివృద్ధిని చేసిందన్నారు. తెలంగాణ లో అసలైన ప్రతి పక్ష పాత్ర లేకుండా పోయిందని, ప్రతి పక్ష నాయకుడు తన పాత్ర పోషించక పోవడం బాధాకరమని తెలిపారు. దబాయ్, సింగపూర్ లో సోషల్ మీడియా ఆఫీస్ లు పెట్టుకొని అశ్లీల , అబద్ధాలు మాట్లాడుతు న్నారని చెప్పారు. బీఆర్ఎస్ కుటుంబంతో పాటు కొన్ని కుటుంబాలే బంగారు మయంగా 10 ఏండ్ల పాలన జరిగిందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ అభివృద్ధి పై 11 నెలల కాంగ్రెస్ అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎవరు వచ్చినా నేను చర్చకు సిద్ధమన్నారు. హైడ్రా ఎవరి స్వార్థం కోసం రాలేదని, హైదరాబాద్ ను సురక్షితంగా ఉండాలని హైడ్రా తీసుకవచ్చామన్నారు. హైడ్రా తో మాజీ మంత్రులు , బీఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని పేర్కొన్నారు. హైడ్రా ను మూసి వేసే ప్రసక్తే లేదన్నారు. హైడ్రా మూసి మహోత్తరమైన ఐడియా అని హైడ్రా వల్ల గత పాలనలో భూ బలాసురులకే భయమన్నారు. కిషన్ రెడ్డిని అడుగుతున్నా మూసి ప్రక్షాళన అవసరమా లేదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నా భూమే మాయం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ధరణిలో చాలా మార్పులు చేశామని చెప్పారు. గత ప్రభుత్వం నియంతృత్వ ప్రభుత్వమని, తప్పు చేశాడు కాబట్టి కేటీఆర్ జైలుకు వెళ్లాడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.





## చెన్నారావుపేట సొసైటీలో గొడవ

### నోడ్యూ సర్టిఫికెట్ల విషయంలో వాగ్వివాదం

చెన్నారావుపేట నవంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గొడవ జరిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సొసైటీ వైస్ చైర్మన్, సొసైటీ డైరెక్టర్ చింతకింది వంశీ చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ల మధ్య వాగ్వివ్గ్వాదం చోటుచేసుకుంది. ఉప్పరపల్లి గ్రామంలో కొంతమంది రైతులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ నూతన రుణాల మంజూరు కోసం నో డ్యూ సర్టిఫికెట్లను తీసుకెళ్లి ఇవ్వడంతో నా గ్రామంలోని రైతులకు నాకు తెలియకుండా సొసైటీలో నుండి నో డ్యూ సర్టిఫికెట్లు తీసుకెళ్లి ఎలా ఇస్తావంటూ నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సొసైటీలో గొడవ జరుగుతుందన్న విషయం పోలీసులకు తెలియడంతో నర్సంపేట సిఐ రమణమూర్తి, నెక్కొండ ఎస్ఐ మహేందర్, చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తిలు పోలీస్ సిబ్బందితో వచ్చి గొడవ పడుతున్న వారిని సముదాయించారు. దీంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



# గ్రూప్ -3 పరీక్ష కు సర్వం సిద్ధం




### నేటి నుంచి రెండు రోజుల గ్రూప్-3 పరీక్షలు

### అరగంట ముందే కేంద్రాల గేట్లు మూసివేత

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 16, ఉమ్మడి జిల్లాలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.నిర్వహణకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా ముందస్తుచర్యలు చేపట్టారు. ఈ పరీక్షలకు ఈ నెల 17(నేడు), 18 తేదిలలో రెండు రోజుల పాటు జరగనున్న గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. వారం రోజుల నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల అధికారులతో కలెక్టర్లు పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా పరీక్ష రాసేలా అన్ని చర్యలు తీసుకున్నారు.

#### రెండు రోజుల పాటు గ్రూప్-3 పరీక్ష...

ఈనెల 17(నేడు) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహణ జరగనుంది. పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రం గేట్లు అనగా ఉదయం8.30 నుండి 9.30 గంటలకు మధ్యాహ్నం 1.30 నుండి 2.30 గంటల వరకే అనుమతించి గేట్లు మూసివేస్తారు. 18న ఉదయం 10 గంటల నంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష జరగనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్ష సమయానికి రెండు గంటల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా అభ్యర్థులు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

#### పరీక్షపూర్తయ్యే వరకు...

అభ్యర్థులుపరీక్ష పూర్తయ్యే వరకు పరీక్ష హాల్ విడిచి వెళ్లేందుకు అనుమతించమబోమని అధికారులు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపాల్ సంతకంతో తీసుక రావాలి. వీటిని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు నేపథ్యంలో మోహందీ, టాటూ వేసుకోవద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుక రావద్దని వెల్లడించారు. షు కాకుండా చెప్పులు మాత్రమే ధరించి రావాలని, జ్యుయెలరీ కూడా ఉండొద్దని చెప్పారు. ప్రతి అభ్యర్థి హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయనుండగా నిర్ణీత సమయానికి గంటన్నర ముందు నుంచేఅనుమతించనున్నారు. అభ్యర్థులు తమ వెంట బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్నులు , ఫోటోతో కూడిన హాల్ టికెట్ , ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డ్ తీసుకు రావాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని , పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్,ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు.



## పకడ్బందీ గా గ్రూప్ - 3 పరీక్ష నిర్వహించాలి

### హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య:ఈ నెల 17, 18 న జరిగే గ్రూప్ -3 పరిక్ష కేంద్రాల చీఫ్ సూపెరెండెంట్లు ,రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా లో తమకు కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విధ్యత్ , మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని, ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని , అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. ప్రతీ ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాలన్నారు. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు , స్మార్ట్ వాచ్ , ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రం లో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరి అయిన సమయంలో బయె మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని , అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై-అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. రమేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవికుమార్, కలెక్టరేట్ ఎ. ఓ. గౌరీ శంకర్ సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు , డిపార్ట్మెంట్ అధికారులు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అంతా సిద్ధం

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 16 (మేజర్ న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 9 సెంటర్లను ఏర్పాటు చేయగా మొత్తము 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవ్వనున్నారని వీరిలో 750 మంది పురుషులు, 1422 మహిళలు, ఒక్కరు ట్రాన్స్ జెండర్ అభ్యర్థి కూడా పరీక్షకు హాజరవుతున్నారు. పరీక్షలు పగడ్బందీ నిర్వహణకు నోడల్ ఆఫీసర్, రీజినల్ కోఆర్డినేటర్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ఇద్దరు రూట్ ఆఫీసర్స్, ఆరుగురు జాయింట్ రూట్ ఆఫీసర్లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపర్డెంట్లు, అబ్జర్వర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, ఫ్రెస్కింగ్ స్టాఫ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమైనది. జిల్లా కలెక్టరేట్లో మానిటరింగ్ సెల్లును ఏర్పాటు చేయడమైనది. పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుంది. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారలు ఆభరణాలు, షూస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. మూడు పేపర్లు గల ఈ పరీక్ష 17వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నము 3.00 నుండి 5.30 మధ్యాహ్నం రెండవ పేపర్ ఉంటుంది. 18వ తేదీ ఉదయము 10.00 నుండి 12.30 మధ్యాహ్నం మోడల్ పేపర్ ఉంటుంది. అభ్యర్థులు ఉదయం పేపర్ కు 8.30 నుండి 9.30 మధ్యాహ్నం పేపర్1.30 నుండి 2.30 మధ్యన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడును. ఎట్టి పరిస్థితుల్లో ఉదయము 9.30 తర్వాత మధ్యాహ్నము 2.30 తర్వాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదు. అభ్యర్థులు దీనిని గమనించి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. పరిక్ష సమయం నకు హాజరగుటకు ప్రత్యేకంగా హనుమకొండ నుండి 4, ఏటూరునాగారం నుండి 4 బస్సులు అదనంగా నడపాలి ఆర్టీసీ అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిపరీక్ష కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రానికి ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ విధిస్తూ మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.



## కోటగుళ్ళు దేవాలయానికి

### రూ.11 వేల తో వెండి చెంబుల బహుకరణ

గణపురం (రూరల్) నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు సింగరేణి వెయ్యి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న లంబాడి బిక్కులాల్, సునీత దంపతులు కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని రూ. 11 వేలతో వెండి చెంబులను బహుకరించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వెండి చెంబులను బహుకరించిన బిక్కు లాల్ సునీత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ భూ నిర్వాసితులకు

# 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



**జీ.ఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

**రైతుల తరపున సిఎం కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**

**ఆనందం వ్యక్తం చేస్తున్న భూములు కోల్పోయిన రైతులు**

**ఇది ప్రజా ప్రభుత్వం**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

గీసుగొండ నవంబర్ 16 మెజర్ న్యూస్ (సూర్య): కాకతీయ టెక్స్ టైల్ పార్క్కు భూములు ఇచ్చిన రైతుల కోరిక మేరకు 2024 జూన్ 29న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు వచ్చిన సందర్భంగా టెక్స్ టైల్ పార్క్కు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అదేవిధంగా ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్లో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి






ఇంటికి ఐదు లక్షల రూపాయలతో 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ రైతులను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వాలని అడిగినదే తడువుగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారని అన్నారు.నవంబర్ 19న వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా టెక్స్ టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులు ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని,ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# సారా బెల్లం గుడుంబా అరికట్టడంలో విఫలం!

మొదటి పేజీ తరువాయి..

బెల్లం,సారా నియంత్రణకు ప్రస్తుత అధికారులు అరకొర చర్యలు చేపట్టకపోవడంతో వ్యాపారులు తమ వ్యాపారాన్ని మరింత రెట్టింపు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### గోప్యత ఎక్కడా?

గత ఏడాది క్రితం గుడుంబా,సారా బెల్లం క్రయ విక్రయాలపై అధికారులు దృష్టి సారించి దాని నిర్మూలనకు కృషి చేసేవారు. అలాగే ఏ ఒక్క ఫిర్యాదు అందినా వెంటనే స్పందించి సంబంధిత వ్యాపారులను గుర్తించి చర్యలు తీసుకునేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు ఏ మాత్రం కనిపించడం లేదు.ఫిర్యాదుదారుని వివరాలను సారా బెల్లం,గుడుంబా వ్యాపారులకు చేరవేసి వారిద్దరి మధ్య ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నారనే అపవాదు అధికారులపై ప్రస్తుతం ఉంది.దీనివల్ల లేనిపోని గొడవలు మనకెందుకులే అంటూ ఫిర్యాదు చేసేందుకు ప్రజలు అంతగా ఆసక్తి కనబర్చడం లేదు.దీంతో బెల్లం అక్రమ వ్యాపారాన్ని జోరుగా విస్తరింపజేస్తున్నారు.

### చిన్న వ్యాపారులపైనే కేసులు!

జిల్లాలో ఏయే మండల,గ్రామాలలో సారా బెల్లం రవాణా,సారా తయారీతో పాటు, క్రయ విక్రయాలు జరుపుతారో సంబంధిత అధికారుల్లో చాలామందికి తెలుసనే అభిప్రాయం స్థానికుల్లో ఉంది.అయినప్పటికీ వారెందుకనో పట్టించుకోరనే పుకార్లు ఉన్నాయి.అప్పుడు కూడా బడా వ్యాపారుల జోలికి వెళ్లకుండా చిన్నాచితక వ్యాపారులను కేసుల్లో ఇరికించి చేతులు దులుపుకుంటారంటూ అధికారులపై ప్రజలు నుంచి విమర్శలు ఉన్నాయి.గ్రామాల్లో యువత గుడుంబాకు బానిసై ప్రాణాలు పోగొట్టుకొని కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు.ఇంకా ఎన్ని ప్రాణాలు సారా మహమ్మారికి బలి కావాలని





బాధిత కుటుంబాలు ప్రశ్నిస్తున్నాయి.గుడుంబా క్రయవిక్రయాలు చేస్తూ దొరికిన వ్యక్తులను ప్రశ్నిస్తే బెల్లం అమ్ముతుంది ఎవరో.. తెలుసుకోవడం పెద్ద పని కాదంటున్నారు.అధికారులు చర్యలు తీసుకోకపోతే మత్తు పదార్థాలకు బానిసై సమాజం సర్వనాశనం కావడం ఖాయమని ఆందోళన చెందుతున్నారు.

### బెల్లం వ్యాపారులపై చర్యలు ఉండవా?

ఆయా మండలాలలో సంబంధిత అధికారుల వైఖరి చాలా వింతగా కనిపిస్తోంది. చీటికీ మాటికీ సారా విక్రయదారులపైనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారే తప్ప సారా తయారీకి ప్రధాన కారణమైన బెల్లం వ్యాపారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు. ముందుగా బెల్లం వ్యాపారులపై గట్టి నిఘా పెడితే జిల్లాలో గుడుంబా తయారీని చాలా వరకు అరికట్టవచ్చని స్థానికులు చెప్పుకొస్తున్నారు. గతంలో నల్ల బెల్లం రవాణాపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారుల నిఘా ఉండేది. ఆ బెల్లానే సారా తయారీకి వినియోగించడంతో గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం సాగేది. కానీ ఇప్పుడు రోజులు మారాయి.నల్ల బెల్లంతో పాటు తెల్ల బెల్లం(గృహ అవసరాలకు వాడే బెల్లం), పంచదార కూడా సారా తయారీకి ఉపయోగించేస్తున్నారు. పైగా నల్ల బెల్లం కంటే తెల్ల బెల్లం,చక్కెర తక్కువ ధరకు లభించడం,ఆపై తెల్ల బెల్లం,చక్కెర రవాణాకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో అటు సారా వ్యాపారులకు, ఇటు బెల్లం వ్యాపారులకు కలిసొస్తుంది.నల్ల బెల్లాన్ని తరలించడానికి వ్యాపారులు చిత్తూరు నుంచి లారీల్లో,డిసిఎం లల్లో మానుకోట జిల్లాలో రాత్రి,అర్ధరాత్రి వేళల్లో సరిహద్దు మండలాల్లో దిగుమతి చేస్తున్నారు.వాహనాల్లో రాగానే 10 నిమిషాల్లోనే ఆటోలల్లో తరలిస్తారు. ఇక తెల్ల బెల్లం రవాణాకు పెద్దగా ఇబ్బందులు లేని కారణంగా చాలా గ్రామాల్లో సారా తయారీ కుటీర పరిశ్రమగా మారింది.నిబంధనలు ఉల్లఘించి మరీ తెల్ల బెల్లం వ్యాపారాన్ని గ్రామాలకు విస్తరింప చేస్తున్నారు.డోర్నకల్ పట్టణంలోని పెద్దపెద్ద కిరాణా దుకాణాల నుంచి తెల్ల బెల్లం,పట్టిక,చక్కెర క్వింటాల కొలదీ తండాలు,గ్రామాలకు తరలివెళ్తుంది.అయినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మాత్రం పట్టించుకోరు.అసలు అంత బెల్లం,పట్టిక, పంచదార ఎందుకు తరలిస్తున్నారు? ఆ బెల్లం అంతటికీ లెక్కలు ఉన్నాయా? అవేమి అధికారులకు పట్టవు.కానీ వాస్తవాన్ని తెలుసుకుంటే ఆ బెల్లం ఎక్కడికి వెళ్తుందో, ఎందుకు అంత మొత్తంలో బెల్లాన్ని వినియోగిస్తున్నారో అధికారులకు తెలుసు. ముఖ్యంగా మరిపెడ,డోర్నకల్,కురవి,సిరోల్,గార్ల మండలాల్లో లారీల కొద్దీ బెల్లం దిగుమతి జరుగుతోంది.స్థానిక పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు తెలియకుండా కేజీ బెల్లం దిగుమతి,సరఫరా జరగదనే అభిప్రాయం స్థానికుల్లో ఉంది. గ్రామాల్లో యువత ఉపాధిగా ఈ బెల్లం వ్యాపారాన్ని నమ్మి జీవనం సాగిస్తున్నారంటే ఆ బెల్లానికి ఉన్న గిరాకీ,విలువ ఏపాటిదో ఈ పాటికే అర్థమై ఉంటుంది.

### పాత.. కొత్త యూత్ హవా..

ఖమ్మం,మానుకోట జిల్లాలలోని ఆయా మండలాలకు చెందిన అప్పటి ఇప్పటి యువకులు సరఫరా చేస్తున్నట్లు స్థానికులు చెప్పుకొస్తున్నారు. మండలాలు పంచుకోని మరి వ్యాపారం చేస్తుండడం గమనార్హం. అధికారులకు నెల నెల అమ్యామ్యాలు అందుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.చీమ చిటుక్కుమంటే తెలుసుకునే ప్రతిష్టమైన నిఘా కలిగిన యంత్రాంగం బెల్లం, గుడుంబాను అరికట్ట లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. గతంతో పోలిస్తే ప్రస్తుతం బెల్లం,గుడుంబా వాసన గుప్పుమంటుంది.ఆడబిడ్డలు చిన్న వయసులోనే వితంతులుగా మారుతున్నారు.కుటుంబాలు పెద్దదిక్కులను కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. బెల్లం,గుడుంబా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులను చేతులెత్తి వేడుకుంటున్నారు.

## జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా మారుజోడు రాంబాబు



దేవరుప్పుల నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య): జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారుజోడు రాంబాబు జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రంథాలయ చైర్మన్ గా ప్రభుత్వం ఆయనను నియమించిందని ఒక ప్రకటనలో తెలిపారు. చైర్మన్ పదవిలో మారుజోడు రాంబాబు ఐదు సంవత్సరాలు ఉంటారు. తన నియమాకానికి సహకరించిన స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేస్తానని రాంబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ నాయకులు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతరలోని వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి

రేగొండ,నవంబర్16(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని తిరుమలగిరి శివారులో జరిగే బులోని జాతరలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ చల్లా మధుసూధన్ సందర్శించారు. ఈ సంధర్భంగా మధుసూధన్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఉచిత వైద్య సేవలు అందించే భాగంలో ఇప్పటివరకు 302మంది భక్తులకు వైద్య సేవలు అందించడం జరిగిందని,అందులో 23 మంది జ్వరపీడితుల నుండి రక్తపూతలు సేకరించడం జరిగిందని,మలేరియా నిర్ధారణకు ఆర్డిటి పరీక్షలు చేశామని తెలిపారు.అలాగే అంబులెన్స్ ద్వారా ముగ్గుర్ని ఉన్నత కేంద్రానికి తరలించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరం 18వ తేది వరకు కొనసాగుతుందని, వైద్యపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య ఆధికారి హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సర్వం సిద్ధం




**-జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలు**

**-పరీక్షలకు హాజరుకానున్న 7592 మంది అభ్యర్థులు**

**-పరీక్షలు జరిగే పాఠశాలలు కాలేజీ విద్యార్థులకు లోకల్ హాలిడే**

**-కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్16,మేజర్ న్యూస్(సూర్య): గ్రూప్-3 పరిక్ష నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.ఈ నెల 17,18 న జరిగే గ్రూప్ -3, పరిక్ష కేంద్రాల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపెరెండెంట్లు ,రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన అన్ని పరీక్షా కేంద్రాలను అధికారులు ముందు రోజే చేరుకొని అన్ని సదుపాయాలు ఉన్నాయి లేనిది గమనించి, లేనట్లయితే సంబంధిత అధికారులతో ప్రతిది సమకూర్చుకోవాలని కోరారు. పరిక్ష కేంద్రంలో నిరంతర విద్యుత్ , మంచి నీరు, టాయిలెట్స్ సౌకరులు కల్పించాలని,ముఖ్యంగా అంగవైకల్యం ఉన్న అభ్యర్థులకు గ్రౌండ్ ఫ్లోర్లో పరిక్ష రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరం ఉన్న వారికి స్క్రైబ్ లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు. చీఫ్ సూపర్డెంట్లు (21) రూట్ ఆఫీసర్స్ (6) జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు (24) మంది, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (10) ఐడెంటిఫికేషన్ అధికారులు (86)మంది పర్యవేక్షణలో పరీక్ష లు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రూట్ అధికారులు తమకు కేటాయించిన రూట్లో పరిక్ష ప్రశ్న పత్రాలు తరలించి సమయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా పోలీసు బందోబస్తుతో ప్రరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని దారిలో ఏటువంటి సమస్య ఏదురు అయిన వెంటనే సంబంధించిన అధికారులకు తెలియజేయ్యాల న్నారు.ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులు పరిక్ష కేంద్రంలోకి కేవలం ఐడెంటిటీ కోసం హాల్ టికెట్ తో పాటు



ఆధార్ కార్డు , పాన్ కార్డు లేదా మరియు ఏ ఇతర ప్రభుత్వ ఆమోదించిన గుర్తింపు కార్డు మాత్రమే సమర్పించే విధంగా చర్యలు ఉండాలని అన్నారు. ఏ ఒక్క అభ్యర్థి తమ వెంట సెల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్,ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రం లోకి అనుమతించకుండా పకడ్బందీ చర్యల చేపట్టాలన్నారు. కేంద్రం లో ఉన్న ఐడెంటికల్ అధికారులు సరి అయిన సమయంలో బయె మెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో ఏటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే తమ పై-అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్క ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎప్పటికప్పుడు పరిక్ష కేంద్రాలను సందర్శించే విధంగా చర్యలు ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.బలరాం నాయక్,ఆర్డిఓ కృష్ణవేణి, గ్రూప్ 3, ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టరేట్ సూపర్డెంట్స్ భద్రకాళి, బాలకృష్ణ, టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత చీఫ్ సూపరెండెంట్లు, లోకల్ రూట్ , ఫ్లయింగ్ స్క్వాడ్ , ఐడెంటికల్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



ధర్మసాగర్ నవంబర్ 16 (మేజర్ న్యూస్); ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఎన్యుమరేటర్లకు సూచించారు.శనివారం, జిల్లాలోని చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ పరిధిలో జరుగుతోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానం, ఫార్మ్ లలో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి, గ్రామ పరిధిలో (1097) గృహాలున్నాయని, వీటిని తొమ్మిది ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు తొమ్మిది మంది ఎన్యూమరేటర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు (673) కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, ఎటువంటి పొరపాట్లకు వు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించి, నమోదు చేయాలని, సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట తహసిల్దార్ సరస్వతి, ఎంపీఓ మధుసూదన్, ఎన్యూమరేటర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే ను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలి



శాయంపేట,నవంబర్16, ( సూర్య న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్థిక,సామాజిక, ఉపాధి,విద్య,రాజకీయ, కులగణన సర్వేను ఏన్యుమరేటర్లు తప్పులు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని ఎంపీఓ రంజిత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని 24 గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను శనివారం మండల సూపర్వైజర్లు ఎంపీడీవో ఫణీచంద్ర, ఎంపీఎస్ఓ ప్రమోద్ కుమార్ సందర్శించి సర్వే తీరును పరిశీలించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని, పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుంచి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించి నమోదు చేయాలన్నారు. నింపిన పారాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, ఎన్యుమరేటర్ శ్వేత పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంతో ఇల్లు కోల్పోతున్న చెరుకూరు, గుమ్మడి వాసులు

## కొలతను కొంచెం తగ్గించాలని వేడుకోలు

వాజేడు నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వాజేడు మండలంలోని జాతీయ రహదారి నిర్మాణం పునరుద్ధరణ లో భాగంగా ఇటీవల అధికారులు సర్వే నిర్వహించి రోడ్డు ఇరువైపులా గుర్తులు వేయడంతో రోడ్డు పక్కన నివసిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చాలామంది నివాసం ఉంటున్న ఇల్లు రోడ్ నిర్మాణంలో పోతుండడంతో కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి స్తోమత లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు ఇకనైనా అధికారులు స్పందించి నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న ప్రదేశంలో ఎంతో కొంత కొలతన తగ్గించాలని నివాస ప్రాంతాలను కోల్పోతున్నా వారు కోరుతున్నారు.



## తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య గౌరవ సలహాదారులుగా మారేడు సదానందా చారి



గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య గౌరవ సలహాదారులుగా తనను నియమించినట్లు మండలంలోని చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన కళాపిపాసి మారేడు సదానందా చారి ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లోని తెలుగు విశ్వ విద్యాలయంలో జరిగిన సమావేశంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడక మళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్,కోర్ కమిటీ సభ్యుల ఏకాభిప్రాయంతో తనను నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.నియామకంపై రాష్ట్ర ఉపాధ్యక్షులు కాజీపేట తిరుమలయ్య,గూడూరు బాలాజీ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి రమేష్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు చక్రపాణి,పోతన శర్మ ,దేవరాజు రవీందర్ రావు,దండు సారంగపాణి,తాటికొండ లక్ష్మణ మూర్తి, విజయరాజు, జనగాం జిల్లా అధ్యక్షులు రవి, జయశంకర్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, ములుగు జిల్లా అధ్యక్షులు శ్యామ్ ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారని అన్నారు.

## తుమ్మనపల్లి శంకర్ రావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ఆరేపల్లి గ్రామానికీ చెందిన గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి తుమ్మనపల్లి శంకర్ రావు శుక్రవారం సాయంత్రం మరణించగా వారి పార్థివ దేహానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో నాయకులు చాడ కొమురారెడ్డి, బీమగాని సౌజన్య, వీరగోని రాజ్ కుమార్,కొమ్ము శ్రీకాంత్,దుపాకి సంతోష్,ల్యాదల్ల సంపత్,రుద్ర ప్రసాద్,నకినబోయిన నాగరాజు,వజ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావు



గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)పరకాల నియోజకవర్గం లోని గీసుగొండ మండలం ఆరేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి తుమ్మనపల్లి శంకర్ రావు, మనుగొండ గ్రామానికి చెందిన ఎంబడి రాములు అనారోగ్యంతో మరణించగా వారి పార్థిక దేహాలకు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ జాన్ విక్రమ్,పరకాల నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, చొక్కాం శ్రీనివాస్ ,రాజిరెడ్డి,బూర నాగరాజు,స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ఖానాపూరం నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు దాదాపు 15 వేల రూపాయల విలువచేసే పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ మండలం పదవ తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలని, విద్యార్థులు చిన్నప్పటినుండి కష్టపడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపల్ పెర్క సునీత మరియు పాఠశాల గ్రంథాలయ ఇన్చార్జ్, వైస్ ప్రిన్సిపల్ కాసుల రవికుమార్,ఉపాధ్యాయులు శ్రీధర్, రాజేందర్, రాజేంద్ర పసాద్, వసీం, పద్మావతి ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పుస్తకాలు అందజేసిన గీతాంజలి చైర్మన్ సుబ్బారావుకి ధన్యవాదాలు తెలిపారు.

## ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



చెన్నారావుపేట నవంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పశు వైద్యాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లాయగూడెం, చెరువుకొమ్ము తండా గ్రామాలలో సామాజిక, ఆర్థిక, విద్య, కుల గణన ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటి సర్వేను పలు జాగ్రత్తలతో సమాచారం సేకరించి ప్రజలందరి సహకారంతో ఈ సర్వే ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, పంచాయతీ కార్యదర్శి అవినాష్, ఎన్యుమరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

### చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి



చెన్నారావుపేట నవంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సొసైటీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, బానోతు పూల్ శంకర్, జున్నుతుల రమాదేవి మహేందర్ రెడ్డి, ఎడ్ల మంజుల నారాయణరెడ్డి, మహమ్మద్ బషీర్, గూళ్ళ కవిత, ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సిబ్బంది సాదు కట్టారెడ్డి, మంచాల శ్రీనివాస్, కొలగాని రాఘవులు, మహమ్మద్ సలీం, గొట్టె ప్రవీణ్, రాజు, నరేష్, జంగిలి ప్రదీప్, తదితరులు, పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమావేశం

### హనుమకొండ జిల్లా కో కన్వీనర్ కునుమల్ల రవీందర్



ఆత్మకూర్ నవంబర్ 16,( సూర్య న్యూస్): ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ కునుమల్ల రవీందర్ మాట్లాడుతూ ఆదివారం నీరుకుళ్ళ గ్రామంలో ఎస్ సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కమిటీ సమావేశం జరుగ ఉన్నదని మండలంలోని మాల కుల సంఘ సభ్యులందరూ పాల్గొని భవిష్యత్తులో జరగబోయే ఎజెండా గురించి చర్చించి ఎస్సీ వర్గీకరణను అడ్డుకొని ఎస్సీల అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ దండు రాజు మాల మహానాడు సీనియర్ నాయకులు పసుల లక్ష్మీనారాయణ వంగేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ల అందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి

### యూనియన్ అధ్యక్షులుసుదగానిఉపేందర్

### ఘనంగా టిఎస్ సిపిటియు నాలుగవవార్షికోత్సవ వేడుకలు

నెల్లికుదురు నవంబర్16 మేజర్ న్యూస్(సూర్య) కార్ యూనియన్ డ్రైవర్ల అందరూయూనియన్ బలోపేతానికి కృషి చేయాలని స్థానికకార్యూనియన్ అధ్యక్షులు సుదగాని ఉపేందర్అన్నారు.శనివారం మండల కేంద్రంలోనికార్ యూనియన్ అడ్డా వద్దయూనియన్ అధ్యక్షులుఉపేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర క్యాబ్స్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ నాలుగవ వార్షికోత్సవాన్నిఘనంగా నిర్వహించి ,కేక్ కట్ చేసి సంబరాలునిర్వహించారు.అనంతరం అధ్యక్షులు ఉపేందర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్ల సంక్షేమ బోర్డుకై రాష్ట్ర ముఖ్యమంత్రి రవాణా శాఖ మంత్రి కృషి చేయాలని అన్నారు.ప్రతి డ్రైవర్ కుటుంబానికి తెల్లరేషన్ కార్డు, జీవితబీమా, ప్రమాద బీమా,ఇల్లు లేని నిరుపేద డ్రైవర్లకు ఇంటి నిర్మాణం కల్పించాలనికోరారు.ఉచిత బస్సు సర్వీస్ వలన ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లు ఈఎంఐ కట్టలేక కుటుంబ ఆర్థిక భారం భరించలేక ఇబ్బందులు పడుతున్నామని దీనికి ప్రత్యామ్నాయంగా డ్రైవర్లను పడుకోవాలని యూనియన్ తరపున ప్రభుత్వాన్నికోరారు.ఈకార్యక్రమంలోఉపాధ్యక్షులు గంధసిరి వెంకన్న,ప్రధాన కార్యదర్శి నారెడ్ల ప్రవీణ్,కోశాధికారి గుండెబోయిన అశోక్,సభ్యులు మద్దెల మహేష్, తోట నవీన్, తోటనాగరాజు, గార రమేష్, కనకం రమేష్,దోంతుల పుల్లయ్య, ఎండి మహ్మద్,గంధం వెంకటేష్,సింగరం నాగేంద్రప్రసాద్,గార అనిల్, వరిపెల్లి పూర్ణ,ఆకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ మాత్రమే



## రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: సెక్యులర్ పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ రుణాలు మాయమయ్యాయని, కాంగ్రెస్ బీజేపీ ఒకటేనని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన మైనార్టీ రుణాలను సైతం కాంగ్రెస్ నిలిపివేసిందని ఆరోపించారు. మహిళలకు కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని సైతం ఎగవేసిందని ఆరోపించారు.మైనార్టీల సంక్షేమాన్ని అమలు చేయడం, హక్కులను కాపాడడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు.రానున్న రోజుల్లో మైనారిటీలు పోరుబాట పడతారని అన్నారు.కాళోజీ కళాక్షేత్రం పేరును ఉర్దూలో సైతం అధికారికంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మైనార్టీలు సాధించుకున్న షాది ఖానా నిర్మాణం ఎందుకు ప్రారంభించడా లేదని ప్రశ్నించారు.మైనార్టీల మేలుకోరేది బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమం లో నయీముద్దీన్, సయ్యద్ మసూద్, ఇస్మాయిల్, ఖలీల్, తస్లీమ్, గౌస్ ఖాన్, అహ్మద్, అబిద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షకు సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: నేడు, రేపు గ్రూప్ నిర్వహించే 3 పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలలో 3707 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు టిజిపిఎస్సి నిబంధనలు పాటించాలని తెలిపారు. ఉద్యోగ సాధనకు చాలా కష్టపడి సన్నద్ధం అయ్యారని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా నిష్పక్షపాతంగా పరిక్ష వ్రాయాలని సూచించారు.నేడు ఉదయం, మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 గంటల సమయం దాటితే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని, గేట్లు మూసేయ్యాలని తెలిపారు. 18వ తేదీ పరీక్షకు 8.30 నుండి పరీక్షా కేంద్రాలలోకి అభ్యర్థులకు అనుమతిస్తారని, 9.30 గంటల తదుపరి గేట్లు మూసేయ్యాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శి గుండెపోటు మృతి



నర్సింహులపేట నవంబర్ 16 సూర్యా మేజర్ న్యూస్. పంచాయితీ కార్యదర్శి గుండెపోటుతో మృతి. మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ గుండెపోటుతో మరణించడం వల్ల వారి పార్ధీవదేహాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ నందు సందర్శిౌంచి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాకయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, సెంట్రల్ ఫోరమ్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రంజితన్న జిల్లా పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు..చేతగాని పాలన

**కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి**

**11 నెలలు గడిచిన రాష్ట్ర అభివృద్ధి,**

**ప్రజా సంక్షేమం కోసం చేసింది శూన్యం**

**ప్రజాపాలన దరఖాస్తులు ... 6గ్యారెంటీలు**

**420 హామీలన్నీఅటకెక్కాయి**

**-కుల గణన మీద ఉన్న ఆత్రుత**

**పంట కొనుగోలుపై ఎందుకు లేదు...?**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు చిర్ర శ్రీనివాస్**



నెల్లికుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ పాలన ప్రజాపాలన అంటే ఏంటో నేటికీ ప్రజలకు అర్థం కావడం లేదని, కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచిన రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చేసింది శూన్య మనిబిఆర్ ఎస్ జిల్లా నాయకులు చిర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని నైనాలగ్రామంలోసూర్య ప్రతినిధితో ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని,ప్రజలంతాబిఆర్ ఎస్ వైపు చూస్తున్నారని,కాంగ్రెస్ అధికారంలోకి రావడంకోసం అడ్డుగోలు హామీలు ఇచ్చిందన్నారు.. వందరోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీల అమల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, అడ్డగోలుగా 420హామీలు ఇచ్చి వాటిని కూడా అటకెక్కించిందన్నారు.గ్యారంటీలు, హామీల అమలు కోసం ప్రజాపాలన వాటినిచెత్తబుట్టలపాలు దరఖాస్తుల స్వీకరించిచేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి సోయుంటే ముందుగా కులగనన కాదు,రోడ్లపై ఉన్న వరిధాన్యం కుప్పల గణన చేస్తే బాగుంటుం దన్నారు. కులగనన మీద ఉన్న ఆత్రుత, రైతుల పంటకొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. రూ. 500 బోనస్ ఇచ్చి వడ్లనుకొనుగోలు చేయడానికి ప్రభుత్వానికి ధైర్యంరావడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బోనస్ అందించిపంటను కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీతారామచంద్రస్వామి ఆలయంలో చోరీ

### శనిగరం గ్రామంలో జరిగిన ఘటన



కమలాపూర్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో రాముడు, లక్ష్మణుడు, సీతమ్మ ల పంచలోహ విగ్రహాలు మాయమయ్యాయని ఎవరో గుర్తు తెలియని దుండగులు వాటిని దొంగిలించారని శనిగరం గ్రామానికి చెందిన భీమిరి మోహన్ రావు కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం రోజున రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు రాముడు, లక్ష్మణుడు, సీతమ్మల పంచలోహ విగ్రహాలు ఎత్తుకెళ్లారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేని సమయంలో ఆలయంలోకి చొరబడి పంచలోహ విగ్రహాలు కాజేసి ఉంటారని గ్రామస్తులు, పోలీసులు అనుమానిస్తున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని రాముడు, లక్ష్మణుడు, సీతమ్మల పంచలోహ విగ్రహాలు దొంగిలించబడటం పై శనిగరం గ్రామానికి చెందిన మోహన్ రావు ఫిర్యాదు పై కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు, పంచలోహ విగ్రహాలు కాజేసిన దుండగులను వీలైనంత త్వరగా పట్టుకుంటామని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, నవంబర్ 16 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శనివారం భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించారు. ముచినిపర్తి గ్రామంలో కంది కొండ సదయ్య, పోషయ్య తండ్రి కందికొండ జంగలయ్య,చల్లగరిగ గ్రామంలో కొల్లూరి బాబు, కొల్లూరి సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. తిరుమలపూర్ గ్రామానికి చెందిన కానుగుల ఐలమ్మ, మండల కేంద్రం చెందిన కోడెల నర్సయ్య కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ పార్టీ యూత్, సీనియర్ నాయకులు సింగణవేని చిరంజీవి మాతృమూర్తి సిం గణవేని కొమురక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, నాయకులు పిట్ట సురేష్ బాబు, తౌటం నవీన్, కోడెల రాజమల్లు, కోడెల నంది, కోడెల రవీందర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### 16 కేంద్రాల్లో 5446 మంది అభ్యర్థులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్-3 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, మెడికల్ కిట్, తదితరాల విషయాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి, బెంచీలపై అతికించిన హాల్ టికెట్ ల నంబర్ లను అత్యంత జాగ్రత్తగా, సరైన విధంగా ఉండేలా సరి చూసుకోవాలన్నారు . బ్లాక్ బోర్డుపై అభ్యర్థుల సీటింగ్ వివరాలు, పరీక్ష కేంద్రాల ముందు సూచిక వివరాల వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ నెల 17 తేదీ అనగా నేడు, 18వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష జరగనుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 5446 మంది అభ్యర్థులు 16 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-3 హాల్ టికెట్ లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను బ్లూ , బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 9052308621 నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్ సి నర్సయ్య,బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, హౌసింగ్ ఈఈ దామోదర రావు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో

# ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు, జిడబ్ల్యూ మున్సిపల్ కమిషనర్

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారదా దేవి, దివాకర్ టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శనివారం పరిశీలించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు. పర్యటన కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకు షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. వారి వెంట ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో సరైన తీరును అవలంబించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 16 (మేజర్ న్యూస్); ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్ రావు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్త లకు (మగ) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్. రణధీర్ పాల్గొన్నారు. సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సహాయము అందడంలో పర్యవేక్షకుల పాత్ర అతి ముఖ్యమైనదని తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనలో పర్యవేక్షకులు సరైన పనితీరును అవలంబించకపోతే శాకాపురమైన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్ష్య సాధన కాల పరిమితిని దృష్టిలో ఉంచుకొని నిర్దిష్టమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని వాటికి అనుగుణంగా క్రింది స్థాయి ఉద్యోగులను సమన్వయపరచుకొని, లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. జాతీయ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి వారంలో బుధ, శని వారాలలో నిర్వహించే



కార్యక్రమములో లబ్ధిదారులైన పిల్లలను ముందస్తుగానే టీకాల సమయాన్ని తేదీని తెలియపరచి, టీకా లబ్ధిదారులైన పిల్లలు వచ్చేటట్లు ఆశా, ఆరోగ్య కార్యకర్తలను అవగాహన కల్పించాలని తెలిపారు. మాతో శిశు సంక్షేమ, పోషణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు ఎక్కువగా అయ్యేటట్లు చూసే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమము మూడవ ఫేస్ వచ్చే ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయాలని తెలిపారు. వర్షాకాలము పూర్తి అయినప్పటికిని మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఆరోగ్య కార్యకర్తలను, ఆశా కార్యకర్తలను ఉంచే బాధ్యత పర్యవేక్షకులదే అని తెలిపారు. టీబి కేసుల నమోదు, స్క్రీనింగ్ లను పెంచేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముందస్తు సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకుని టీబి రోగుల గుర్తించి వారికి మందుల పంపిణీ చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాస్ మీడియా ఆఫీసర్ సంపత్, ఏఎంఓ దుర్గారావు, డిపి హెచ్ఎంఓ శకుంతల, డిపిఎం సాంబయ్య, సంజీవరావు, సత్యనారాయణ, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య, నాగేశ్వరరావు, డిస్టిక్ మెడిసిన్ స్టోర్ ఇంచార్జ్ వినోదర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పబ్లిక్ హెల్త్ నర్స్ లు, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాస్ రావు

భూపాలపల్లి రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో పైళ్ల శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశాలలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతుందన్నారు . తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచుతూ చేసిన హామీ,ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని ఆయన పేర్కొన్నారు.200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500 లకు




గ్యాస్ సిలిండర్ హామీలు కొంతవరకు అమలవుతున్నా, పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు.తక్షణం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు, లేనియెడలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,పైండ్ల శాంతి కుమార్, మామిడాల సమ్మి రెడ్డి,పరామండ్ల రాజయ్య,పెంట రవి,కోరిమి సుగుణ,సోతుకు ప్రవీణ్ కుమార్, రాజయ్య, నభీ,చంద్రమొగిలి,కుమార స్వామి జోసెఫ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పర్యటించిన శాస్త్రవేత్తలు

ఖానాపూరం నవంబర్ 16,సూర్య మేజర్ న్యూస్ : బుధరావుపేట గ్రామంలోని బయోసీడ్ కంపెనీకి చెందిన 504 రకము సాగుచేసిన పలువురు రైతుల యొక్క వరి పొలాలను శాస్త్రవేత్తల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం ,వరంగల్ కోఆర్డినేటర్ దిలీప్ కుమార్ రైతులతో మాట్లాడుతూ, ఈ యొక్క వరి రకము కంకి నల్లికి బాగా అనుకూలంగా ఉండి తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లింది, ఎక్కువగా తాలు గింజలు అయినవి అని తెలుపుట జరిగింది. అలాగే అన్ని రకాల అంశాలను పరిగణలోకి తీసుకొని రెండు రోజుల్లో జిల్లా వ్యవసాయ అధికారి, వరంగల్ కి నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు.పర్యటించిన శాస్త్రవేత్తలు ఏరువాక కేంద్రం, వరంగల్, కోఆర్డినేటర్ దిలీప్ కుమార్, సేద్య విభాగపు ప్రధాన శాస్త్రవేత్త నాగభూషణం, వరి కీటక శాస్త్రవేత్త శ్రవణ్ కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త విశ్వతేజ, వీరి వెంట మండల వ్యవసాయ అధికారి,



ఖానాపూర్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి, బుధరావుపేట రాజ్ కుమార్ మరియు సుమారు 50 మంది రైతులు ఉన్నారు.

## గ్రామ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను పరామర్శించిన కుడా ఛైర్మన్ ఇనగాల



గీసుగొండ నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య)సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్ వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాపడి ఏంజిఎం దవాఖానాలో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి ఆస్పత్రికి వెళ్ళి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని నింపారు.గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తండ్రి తుమ్మనపల్లి శంకర్ రావు 15వ తేదీన మృతి చెందగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శ్రీనివాస్ ని పరామర్శించి, మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాదిత కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న హైటెక్ కాలనీ వాసులు



భూపాలపల్లి రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజునగర్ బిసి కాలనీలో నివాసం ఉంటున్న వివాహిత మహిళ రజిత ఈనెల 8వ తేదీన చనిపోవడం జరిగింది. రజిత భర్త గార్మిళ్ళ రమేష్ బీసీ కాలనీ మెయిన్ రోడ్ లో సెలూన్ షాప్ నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.గత రోజుల భార్య రజితకు కుక్క కరవడంతో యశోద ఆస్పటల్ లో వైద్యం చేస్తుండగా కోమాలోకి వెళ్లి, బాడీ అంత విషమించి ఆమె చనిపోవడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న సమీప కాలనీవాసులు మృతురాలి కుటుంబానికి 26వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తూడి భాస్కర్ రెడ్డి,బొమ్మకంటి పవన్, సామల లక్ష్మా రెడ్డి,క్యాతం సతీష్ కుమార్, కుప్పాల ప్రబాకర్,పిన్నింటి శ్రీనివాసరావు, రత్నం రోషి రెడ్డి, గోపతి రాజు,తోటపల్లి వైకుంఠం చల్ల రవీందర్ రెడ్డి పసునూటి సుమన్,పోతునూరి శశికాంత్, పంచానేని రాము తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



జఫర్ గడ్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుగల్ పశువైద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ అన్నారు. శనివారం మండలంలోని సాగరం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ పశువైద్య ధికారి కాకుమాను శ్రీనాథ్ మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాడి పశువుల కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 23 దూడలకు నట్టల నివారణ మందులు 46గెదేలకు కృత్రిమ గర్భధారణ 24గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు కత్తుల లచ్చయ్య , చిలువేరు నగేష్, మల్లేపాక సంపత్ ,సూదగోని గోపాల్ గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాలను విజయవంతం చేయండి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

జఫర్ గడ్, నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఈనెల 26న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నాలను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా దేశ రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేసి, రుణ విమోచన చట్టం తేవాలి. హరిత విప్లవ పితామహుడు స్వామినాథ్ సిఫార్సులు పెట్టుబడికి అదనంగా 50% కలిపి గిట్టుబాటు ధరల చట్టం చెయ్యాలి. రైతు వ్యతిరేక చట్టం రద్దు కోసం పోరాటం చేసిన రైతు నాయకత్వం, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటల బోనస్, దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రైతు భూముల సమస్యలను పరిష్కరిస్తూ, ధరణి వల్ల ఇబ్బంది పడుతున్న రైతులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. సమగ్ర



పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సమ్మయ్య, రైతన్న మండల అధ్యక్షుడు తాటికాయల కుమార్ ,కాల్వ రాజేందర్, నీలం సురేష్, గబట కొమురన్న, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన సాంకేతికత చేరువవుతున్న చరవాణిలు



గోవిందరావుపేట, నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య) : అధునాతన సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత తాము పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ తిరిగి సొంతమవుతున్నాయి. గతంలో మొబైల్ ఫోన్ పోతే ఆశలు

### హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు

### పోలీస్ సేవలకు కృతజ్ఞతలు

వదిలేసుకునేవారు. కానీ నేడు అధునాతనమైన సీఈఐఆర్ యాప్ ద్వారా లక్షలాదిమంది మొబైల్ ఫోన్ మిస్ అయిన బాధితులు తిరిగి తమ ఫోన్లను సొంతం చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో మండలంలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన బోడమోహన్ అనే వ్యక్తి 15 రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో ఫోన్ పోయింది. వెంటనే పసర పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా స్పందించిన ఎస్సై అచ్చ కమలాకర్ సీఈఐఆర్ ఆప్ ఆపరేటర్, కానిస్టేబుల్ అయిన అశోక్ అప్రమత్తం చేసి వివరాలు సేకరించి లొకేషన్ ఆధారంగా పోయిన ఫోను కనిపెట్టి బాధితులకు అందజేశారు. దీంతో బాధితుని కలలో ఆనందం కనిపించింది. పోయిందనుకున్న ఫోన్ దక్కడంతో సదరు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు ఎవరైనా పోలీస్ స్టేషన్లో కలిసి ఫిర్యాదు చేస్తే నూతన విధానం ద్వారా బాధితులకు మేలు చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు.

## నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ ల పాత్ర ఎనలేనిది

### -ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య): భవన నిర్మాణ రంగంలో తాపీ మెస్త్రీల పాత్ర ఎనలేనిదని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని శివరామపురం గ్రామంలో భవన నిర్మాణ,తాపీ మేస్త్రి ల సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ మహా సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసేది ఏఐటీయూసీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలని అన్నారు.సమాజంలో తాపీ మేస్త్రి ల గౌరవా వెలకట్టలేనిదని,తాపీ మేస్త్రి లకు అనుకొని సంఘటనల్లో ప్రమాదం జరిగితే ఆ కార్మికుని కుటుంబానికి 25 లక్షల రూపాయలు అందించి ప్రభుత్వాలు అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు బొట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గబ్బెట కొమురయ్య, ఉపాధ్యక్షుడు భూముల అంజయ్య, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, చెడుపాక కుమార్,లేతాకుల మధుకర్ రెడ్డి,రంగా రెడ్డి,లేతకుల మహేందర్ రెడ్డి, జాజు నాయక్, బద్దం వేణుగోపాల్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి,వివిధ గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీఐ జాతీయ సదస్సుకు శ్రవణ్ కి ఆహ్వానం



నెక్కొండ నవంబర్ 16: సిసిఐ ఆధ్వర్యంలో ఈనెల 18,19 తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సులో పాల్గొనేందుకు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ కు ఆహ్వానం అందింది . కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ) ఆధ్వర్యంలో వినియోగదారుల ప్రతినిధుల జాతీయ సదస్సు తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 53 మంది ప్రతినిధులు తొలి రోజు సమావేశాలలో పాల్గొంటున్నారని,జాతీయ ప్రతినిధుల మండలి సమావేశానికి హాజరు కావాల్సిందిగా సిసిఐ నుండి తనకు తొలిసారి ఆహ్వానం లభించడం సంతోషంగా ఉందని సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ తెలిపారు. తొలి రోజున జాతీయ ప్రతినిధుల మండలి సమావేశం జరుగుతుందని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఏడాది పొడవునా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి రూట్ మ్యాప్ ఖరారు చేస్తారన్నారు. రెండో రోజు 19వ తేదీన వినియోగదారుల హక్కులపై జాతీయ సదస్సులో ఆహార కల్తీ లేని ప్రభుత్వ విధానాలు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల భాద్యతలు ప్రధాన అంశంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ప్రమాణాలు, ప్రభుత్వ రంగ సంస్థలైన పౌరసరఫరాల శాఖ, లీగల్ మెట్రాలజి, ఆహార కల్తీ నిరోధక శాఖ, ఐసీడీఎస్,ఆగ్ మార్క్ , ఔషద నియంత్రణ శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ ల ముఖ్య పాత్ర లపై సదస్సు జరుగనున్నదని తెలిపారు.

## మృతుల కుటుంబాలకు బిల్లా ఆర్థిక సహాయం



రాయపర్తి,నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య) మండలం కేంద్రలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత సంపత్ తండ్రి ఐత మల్లయ్య,మైలారం గ్రామంలోని చక్రు తండా కు చెందిన బాదావత్ బిచ్యా నాయక్ లు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించి ఓదాచారు వారి కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,తాజా మాజీ సర్పంచ్ గారె నర్సయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్,మండల పార్టీ నాయకులు మచ్చ సత్యం, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఐత రవి , పీరని రవీందర్, ఐత జంపి, ఖ్ర యాకుబ్, గారె నరేష్, ఐత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ



గోవిందరావుపేట, నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య): గోవిందరావుపేటలోని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న వరి ధాన్యం కేంద్రాన్ని పసరా ఎస్సై అచ్చ కమలాకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగారు. చల్వాయి గ్రామంలోని రైతుల వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు దళారులను నమ్మవద్దని ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఎస్సై పేర్కొన్నారు.

# టిడిపి సభ్యత్వం ఎక్కువ మోతాదులో అయ్యేలా చూడాలి

### వరంగల్ తూర్పులో ప్రారంభమైన
### టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం
### వరంగల్ పార్లమెంట్ సభ్యులు చిలువేరు రవీందర్



వరంగల్ ప్రతినిధి నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వరంగల్ పార్లమెంట్ సభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1982 లో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత తెలుగుదేశం



పార్టీకే దక్కుతుందని అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను నిర్మించి ప్రజలకు దగ్గరకు పరిపాలన అందించిన పార్టీ అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి విద్యలో రాణించాలని మహిళా యూనివర్సిటీ నిర్మించిన నాయకుడు అన్నారు. వృద్ధాప్య పెన్షన్ 35 రూపాయలు, రెండు రూపాయలకే కిలో బియ్యం రేషన్ షాపుల్లో జనతా వస్త్రాలు అందించిన ఘనత టిడిపిదే అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రజలకు ఎన్నో కార్యక్రమాలు చేయాలన్న ఉద్దేశంతో 1996లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మహిళలు తమ కాళ్లపై నిలబడాలని డ్వాక్రా సంఘాలు పొదుపు సంఘాలు, దీపం పథకం అందించారని అన్నారు. హైటెక్ సిటీ, సైబర్ సిటి, ఇండియన్ బిజినెస్ స్కూల్, జినో వ్యాల్యూ లాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేసి మంచి పరిపాలన అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు కమిటీ సభ్యులు శ్రీకాంత్, సుధాకర్, సింగారపు దేవేందర్, రాజు, తవటం సంపత్ కుమార్, గణేష్ సింగ్, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, బేరా సాంబయ్య, బరిగల ప్రభాకర్, కాంద్రాతి రవి, ఎన్టీఆర్ మొగిలి, బజ్జూరి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండడి

### 99 వేలు కాజేసిన సైబర్ నేరగాళ్ళు
### ప్రజలందరు అప్రమత్తంగా ఉండండి



ఖానాపూరం నవంబర్ 16, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట పట్టణంలోని ఒక వ్యక్తి అకౌంట్ లో నుండి సైబర్ నేరగాళ్ళు ఒక బ్యాంకు అకౌంట్ నుండి 99 వేల రూపాయలు కాజేసినట్లు తెలిపారు. ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన ఒక ఎల్ఐసి సీనియర్ ఏజెంట్, అలాగే ఆర్ఎంపి డాక్టర్ వృత్తి పై పని చేసుకుంటు జీవనం చేస్తున్నారు. వారు కష్టపడి అకౌంట్లో దాచుకున్న 99 వేలు రూపాయలు శుక్రవారం రోజు సాయిత్రం 4:30 నిముషాలు సమయంలో 99 వేలు కట్ ఐనట్లు మెసేజ్ రాగానే వెంటనే బ్యాంకు వెళ్లి చెక్ చేసుకోగ 99 వేల రూపాయలు కట్ ఐనట్లు ఉన్నాయని బ్యాంకు వాళ్ళు తెలుపగ వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి సైబర్ క్రైమ్ కింద పిటిషన్ ఇచ్చానని వారు ప్రకటన ద్వారా తెలిపారు. కావున ప్రజలందరూ ఎవరికి పడితే వారికీ బ్యాంకు అకౌంట్, డీటెయిల్స్ ఇవ్వరాదు, ఓటీపి నెంబర్లు మన ఆధార్కార్డ్స్ , బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ ఇతర వివరాలు చెప్పకూడదని అన్నారు.ఈ విషయం పై పోలీస్లు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.




# అమలుకు సాధ్యం కానీ హామీలతో
# కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

### బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ రాజేందర్

టేకుమట్ల నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: అమలుకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా కోకన్వీనర్ దొంగల రాజేందర్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఏ శెట్టి గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి దొంగల రాజేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజలను మోసం చేసినట్లే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సభ్యత నమోదు కార్యక్రమంలో జిల్లాలో ఉన్న టేకుమట్ల మండలం ప్రథమ స్థానంలో ఉండే విధంగా అత్యధిక సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని, అదే తరహాలో 11 నెలల పరిపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉసిరిపోయి మరోసారి మోసపోయాం అనే భావన ప్రజల్లో కలిగిందని, రాబోయే రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కేవలం భారతీయ జనతా పార్టీకే సాధ్యమవుతుందనే భావన ప్రజల్లో ఉందని, అందుకే రాష్ట్ర ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా



ఉన్నారని ఆయన అన్నారు.ఆరు సంవత్సరాలకు ఒకసారి జరిగే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చివరి దశకు చేరిందని, వికసిత్ భారత లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సభ్యత్వ నమోదు మండల ఇంచార్జ్ దుగ్యాల రామ చందర్ రావు, కో ఇన్చార్జి కూర సురేందర్ రెడ్డి, నాంసాని రమేష్, శ్రీపతి శివ, గుండెబోయిన తిరుపతి, ఆమిరిశెట్టి రమేష్, జక్కుల కుమార్, దుగ్యాల మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలి

### జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్

తాడ్వాయి నవంబర్ 16మేజర్ న్యూస్ సూర్య: మేడారానికి వచ్చే భక్తులకు వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ అన్నారు. శనివారం మేడారంలోని వసతి గృహాలను సందర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరిలో జరిగే మినీ మేడారం జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున భక్తులకు కావలసిన వసతి గృహాలు అందుబాటులోకి తేవాలన్నారు.మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశాల మేరకు నేటి నుండి అన్ని వసతి గృహాలు వాడుకంలోనికి తీసుకురావాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి కోర్నిబెల్లి సతీష్ కుమార్ ను ఆదేశించినారు. అలాగే పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు తిరిగి స్థానిక ఆదివాసీ గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించినందుకు మంత్రి



సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా పంచాయతి అధికారి దేవారాజ్ కు వసతి గృహాలలో పని చేస్తున్న 15 మంది సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# బండారుపల్లి రోడ్డు విస్తరణలో కొనసాగుతున్న సందిగ్ధత

**ప్రైవేటు నివాసాలవైపు 45ఫీట్లు, ప్రభుత్వ భవనాల వైపు 40ఫీట్ల విస్తరణ**

**విద్యుత్ టవర్ల నిర్మాణంలో నిబంధనలు పాటించని ఆఫీసర్లు**

**ఒకేవైపు మిషన్ భగీరథ లైన్, బీఎస్ఎన్ఎల్, విద్యుత్ టవర్ల నిర్మాణం**

**అధికారులకు మొరపెట్టుకున్నా పరిష్కరించని వైనం**



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 16 (మేజర్ న్యూస్): ములుగు నుంచి బండారుపల్లికి వెళ్లే రోడ్డువైపు కిలోమీటరు మేర రోడ్డు విస్తరణ పనుల్లో సందిగ్ధత కొనసాగుతోంది.. నాలుగు లైన్ల విస్తరణ పనుల్లో అధికారులు రెండు వైపుల రోడ్డు మధ్యలో నుంచి ఒకేలా కొలతలు తీసుకోకుండా ఒకవైపు 40 ఫీట్లు, మరోవైపు 45ఫీట్లుగా నిర్ణయించి సమస్యను లేవనెత్తారు. ఎడమవైపునే మిషన్ భగీరథ పైపులైన్, విద్యుత్ టవర్లు, బీఎస్ఎన్ఎల్ అండర్ గ్రౌండ్ లైన్ వేస్తుండటంతో సమస్య తీవ్రతరం అవుతోంది. దీంతో నష్టపోతున్న ఇండ్ల వాసులు అధికారులకు సమస్యను ఏకరువుపెట్టారు. రెండు రోజులుగా 33కేవీ విద్యుత్ లైన్ల కోసం భారీ టవర్ల నిర్మాణం చేపడుతుండగా ప్రభుత్వ కార్యాలయాలవైపు కేవలం 40ఫీట్లు నిర్ణయించి నివాసాలు ఉన్నవైపు 45ఫీట్లుగా మార్కింగ్ పెట్టి అందులో టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయాన్ని



అధికారుల దృష్టికి తీసుకుపోగా ఇది కలెక్టర్ ఆర్డర్ అని ఆర్అండ్బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులు వాపోతున్నారు. టవర్ల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేసుకొని వర్క్ ని దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు టవర్ల మధ్య దూరాన్ని 45మీటర్ల మేర నిర్ణయించాల్సి ఉండగా ఒక్కో చోట ఒక్కోవిధంగా చేపట్టడం సమస్యకు దారితీస్తోంది. ఈవిషయంపై విద్యుత్ ఇన్చార్జి ఏడీఈని వివరణ కోరగా నివాసాలు ఉన్న చోట ఓనర్ల మధ్య సయోద్య కుదుర్చుకోవాలని, తాము ఏమీ చేయలేమని వాపోతున్నారు. నిబంధనల మేరకు టవర్ల మధ్య 45మీటర్ల దూరం ఉండాల్సి ఉండగా కేవలం 30 నుంచి 35మీటర్లు మాత్రమే వేస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం తహసీల్దార్ విజయ్ భాస్కర్ సైతం ఫీల్డ్ ఎంక్వైరీ చేసి రూల్స్ ప్రకారం టవర్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అయితే వారి మాట కూడా లెక్క చేయకుండా కాంట్రాక్టర్, విద్యుత్ అధికారులు ముందుకు సాగుతున్నారు. ఈవిషయంపై మంత్రి సీతక్క, కలెక్టర్ స్పందించాలని కృష్ణకాలనీ వాసులు, బాధితులు కోరుతున్నారు. బండారుపల్లి మూల మలుపు నుంచి చేపడుతున్న విస్తరణ పనుల్లో పారదర్శకత పాటించాలని, ఇరువైపులా 40ఫీట్లు మాత్రమే మార్కింగ్ నిర్ణయించి డ్రైనేజీ, టవర్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. పట్టా భూములవైపే మిషన్ భగీరథ పైపులైన్, విద్యుత్ టవర్లు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, ఇతర ప్రభుత్వ అవసరాల నిమిత్తం వేస్తుండటంతో స్థానికులు నష్టపోవాల్సి వస్తోంది. ఈ విషయంపై పునరాలోచించి అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

పర్వతగిరి( నవంబర్ 16) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి.ఎస్.యు.టి.ఎఫ్ పర్వతగిరి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు వరంగంటి సంపత్ అధ్యక్షతన శనివారం జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వరంగంటి సంపత్, వి.అరవింద్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధానకార్యదర్శి సుజన్ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంఘ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్న మండల కమిటీని అభినందించారు. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల సమస్యల పై సంపూర్ణ అవగాహనతో పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం టి.ఎస్.యు.టి.ఎఫ్ అన్నారు. రాబోయే నల్గొండ - ఖమ్మం - వరంగల్ నియోజక వర్గ ఎం.ఎల్.సి ఎన్నికలలో ఉపాధ్యాయ, విద్యారంగ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. పాఠశాలల్లో ఉచిత విద్యుత్, పారిశుధ్య కార్మికుల నియామకాన్ని ఆహ్వానిస్తూనే గత 2 సం.లుగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్ మాట్లాడుతూ కుల గణన సర్వే సందర్భంగా ఉపాధ్యాయుల పై ఒత్తిడి పెంచడాన్ని ఖండించారు. ఒంటిపూట బడుల వల్ల ప్రాథమిక విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యే ప్రమాదమున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న 4 విడతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి పాక శ్రీనివాస్ తక్షణమే పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల నూతన కమిటీని ప్రతిపాదించారు. అధ్యక్షులు: వరంగంటి సంపత్ ఉపాధ్యక్షులు: పి.ప్రసాద్, ఎం.రమాదేవి ప్రధానకార్యదర్శి: వి.అరవింద్ కుమార్ కోశాధికారి: వి.రాజేంద్ర ప్రసాద్ కార్యదర్శులు: చంద్రభాను రాజు, రజిత, సునిత, సాంబరాజు పై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు వరంగంటి సంపత్ మాట్లాడుతూ తమ పై విశ్వాసంతో మండల బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర రావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, మోడల్ స్కూల్స్ కన్వీనర్ నారా శ్రీనివాస్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## పెద్ద గొల్లగూడెం జాతీయ రహదారిపై పోలీసుల వాహన తనిఖీలు



వాజేడు నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వాజేడు మండలం 163వ జాతీయ రహదారి పెద్ద గొల్లగూడెం వద్ద వాజేడు ఎస్సై హరీష్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. జాతీయ రహదారి కావడంతో ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో వాహనాలు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రతి వాహనం యొక్క ధ్రువపత్రాలు లైసెన్సులు పరిశీలించి వారి వివరాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రూప్ 3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికారులు... రెండు కేంద్రాల్లో 432 మంది**



గణపురం (రూరల్) నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్ త్రీ పరీక్షలకు సర్వం సిద్ధమైంది. శనివారం జరగనున్న పరీక్షల నిర్వహణ కోసం అధికారులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు, మోడల్ పాఠశాల లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో 216, మోడల్ పాఠశాలలో 216, మొత్తం 432 మంది రెండు కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారు. రెండు పరీక్ష కేంద్రాలను అధికారులు పరిశీలించడంతోపాటు డాగ్స్ స్క్వాడ్ పోలీసు, బృందాలు, ముందస్తుగా క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెండు కేంద్రాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# సిగ్నల్ కాలనీ , ఇందిరా నగర్ కాలనీ సబ్ సెంటర్ ను సందర్శించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్





మహబూబాబాద్ టౌన్,నవంబర్ 16, మేజర్ న్యూస్(సూర్య):శనివారం సిగ్నల్ కాలనీ మరియు ఆమ్ ఇందిరా నగర్ కాలనీ సబ్ సెంటర్ ను పర్యవేక్షించి ఈ సందర్భంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో భోజనమును పరిశీలించి పిల్లలకు బాగా ఉడికించి పెట్టాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే వ్యక్తిగత శుభ్రత పాటించే విధంగా చూడాలని అంగన్వాడి టీచర్ను ఆయాను కోరడం జరిగినది అలాగే డ్రైనేజీని పరిశీలించి తిమోపాస్ బ్లీచింగ్ వేయించడం జరిగినది ఆశాకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది అలాగే ఆమ్ ఇందిరా నగర్ సబ్ సెంటర్ ను పరిశీలించి మందులు ఉన్నాయా అడిగి తెలుసుకుని లేని వాటికోసం ఇండెంట్ పెట్టి డిస్టిక్ డ్రగ్స్ స్టోర్ నుండి తెచ్చుకోవాలని తెలిపినారు అలాగే వచ్చిన పేషంట్స్ను పరీక్షించే మందులను అందజేయాలని సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నర్మదా ఆశాలు శారద మరియు కళావతి అంగన్వాడి టీచర్ సరిత ఆయా భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### సర్పంచ్ బరిలో ,గుగులోతు, బాలాజీ నాయక్



నెల్లికుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనికాస్య తండా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాననిసర్పంచ్ బరిలో దిగుతున్న గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లో సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ మండల నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,బాలాజీ నాయక్,లక్ష్మారెడ్డి,వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్ వారి ఆశీస్సులతోకాస్య తండగ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో నిలుస్తానని,గ్రామ అభివృద్ధికిపాటు పడ తానని అన్నారు. గతంలో ఉద్యమ సమయంలో ఉన్నటు వంటిఎమ్మెల్యేను ఎదిరించికాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూఆసరా పింఛన్ వారికి వృద్ధాప్య పెన్షన్ వారికి ఆసరాగా ఉంటూ అందరికీ సహాయపడుతూ ఉన్నానని అన్నారు.సర్పంచ్ బరిలో ఉంటున్నందుకు వీరందరి సహకారం అందివ్వాలని కోరారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తొర్రూరు డిఎస్పీ క్రిష్ణ కుమార్

### మొత్తం 8 సెంటర్లు 3364 అభ్యర్థులు



తొర్రూరు నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య )ఈ నెల 17,18వ తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా నిర్వహించే విధంగా ఏర్పాట్లను తొర్రూరు డిఎస్పీ కృష్ణ కిషోర్ ,సిఐ జగదీష్ ఎస్సై ఉపేందర్ పర్యవేక్షించారు.శనివారం తొర్రూరు సర్కిల్ లో ఉన్న 8 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఎస్పీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ%ా% గ్రూప్-3 పరీక్షలు జాగ్రతగా నిర్వహించాలన్నారు.తొర్రూరు సర్కిల్ లో 8 పరీక్ష కేంద్రాల్లో 3364 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారు.అదేవిధంగా చీఫ్ సూపరింటెండెంట్లు ప్రతి సెంటర్ ను విజిట్ చేసి పరీక్ష సెంటర్ లలో సీసీ కెమెరాలు, అవసరమైన పర్నిచర్, లైట్స్, టైయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఏర్పాట్లతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.రేపు 17న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఆ మరుసటి రోజైన 18వ తేదీన మధ్యాహ్నం సెషన్ లో పరీక్ష ఉంటుందని వివరించారు.బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించకూడదని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, ఈ మేరకు ప్రతి కేంద్రం వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ జగదీష్,ఎస్సై ఉపేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవాళికి పెనుసవాళ్లు విసురుతున్న గడ్డి మందును నిషేదించాలి

### గడ్డి మందు గ్లైఫోసెట్ అక్రమ దందా

### మనుషుల ప్రాణాలను తీస్తున్న గడ్డి మందు

### క్షీనిస్తున్న భూసారం, దెబ్బ తింటున్న పర్యావరణం

### జిల్లా వ్యవసాయాధికారికి వినతిపత్రం అందజేత

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్16,మేజర్ న్యూస్ (సూర్య):మనుషుల ప్రాణాలను, భూసారాన్ని హరించివేస్తున్న గ్లైఫోసెట్ గడ్డి మందును నిషేదించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారిని విజయ నిర్మలను వారి కార్యాలయంలో కలిసి ఈసమస్యపై వినతిపత్రం పత్రం అందజేశారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ కలుపు సంహారక సమ్మేళనం అయిన గ్లైఫోసెట్ గడ్డి మందు రాష్ట్రంలో ప్రతియేటా వందలాదిమంది మనుషుల ప్రాణాలను తీస్తూ, భూసరాన్ని దెబ్బ తీస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటోందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా కూలీల ఖర్చులు పెరగడంతో కలుపు కోసం ఈ గడ్డి మందును వాడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద రైతులు ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో క్షనికావేశానికి లోనై గడ్డిమందు తాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. పురుగు మందుల నియంత్రణ చట్టం 1968 ప్రకారం ఏమందునైనా కేవలం 60రోజులు మాత్రమే నిషేధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. దీర్ఘకాలం నిషేదించే అధికారం మాత్రం కేంద్రప్రభుత్వ పరిధిలో ఉండడం గమనార్హం అని అన్నారు. మొదటగా మోన్ శాంటో ఈగడ్డి మందును తయారీని మొదలు పెట్టగా ప్రస్తుతం బేయర్ కంపెనీ ఈ మందును ఉత్పత్తి చేస్తోందన్నారు. పురుగు మందుల మార్కెటింగ్ లో గుత్తాధిపత్యాన్ని చలాయిస్తున్న బహుళజాతి బేయర్ కంపెనీ గడ్డి మందు ద్వారా వేల కోట్లు సంపాదిస్తోందని వాపోయారు. అయితే మాణవాళికి పెనుసవాళ్లు విసురుతున్న గడ్డి మందును నిషేదించాసల్సిందే అని అన్నారు. ఈ మందు కలిసిన పంటలు తినడంతో మనుషులకు క్యాన్సర్, కిడ్నీ సంబంధిత, అల్జిమర్స్ వ్యాధులతో పాటు అతి భయంకరమైన పార్కిన్సన్ వ్యాధి సోకి ప్రాణాలు కోల్పోతున్నారని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఇంతటి ప్రజా జీవన విధ్వంసానికి కారణమవుతున్న గడ్డి మందును నిషేదించడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడం సరైంది కాదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటే కూడా మన తెలంగాణాలోనే ఈ మందు వాడకం ఎక్కువన్నారు. గడ్డి మందు విచ్చలవిడి అమ్మకాలను నియంత్రిస్తూ ఈ మందు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజా చైతన్య సదస్సులు నిర్వహించాల్సిన భాధ్యత వ్యవసాయాధికారులపై ఉందని వారి భాధ్యతను గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం ఈసమస్యపై దృష్టిసారించి గ్లైఫోసెట్ గడ్డి మందును నిషేధించి ప్రజల ప్రాణాలను, భూసారాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని డిమాండ్ చేశారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం

గూడూరు నవంబర్ 16 మేజర్ న్యూస్( సూర్య ): మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుర్రం మల్లేష్ రెండవ కుమారుడు గుర్రం సంజయ్ కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. సంజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ మాట్లాడుతూ సంజయ్ కుటుంబానికి ఎల్లవేళలా తోడు ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ మాజీ సర్పంచ్ పూనం యాకయ్య, భూపతి శ్రీను, బొల్లి సారయ్య జున్నూరి వెంకన్న, దొనికల కుమారస్వామి, కారింగుల శ్రీను, గడ్డం హరికృష్ణ గోపగాని రవి, ధరావత్ కిరియ, దారావత్ దేవేందర్, దారావత్ రమేష్, పెనక రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం గణేష్, బుర్ర అజయ్, పొడుగు మధు, పూణెం సాయి, చంద్రం ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి



### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

కురవి నవంబర్ 16,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వానికి చెందిన వేలాది టన్నుల బియ్యాన్ని కాజేసిన రైస్ మిల్లర్ల యజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టి, ఆస్తులు వేలం వేసి రికవరీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం కురవి మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లేవీ పెట్టడానికి ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసే రైసుమిల్లులకు అందజేయగా బియ్యాన్ని ప్రభుత్వానికి అందివ్వకుండా మహబుబాబాద్ జిల్లాలో 55 కోట్ల రూపాయల విలువ చేసే వేలాది టన్నుల ధాన్యాన్ని అమ్ముకొని కోట్లాది రూపాయలు దండుకున్న మిల్లర్లపై తూతూ మంత్రంగా కేసులు పెట్టి చేతులు దులుపుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి దోచుకున్న మిల్లర్లపై రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు.

కొత్త రేషన్ కార్డ్స్,ఆసరా పెన్షన్లను, రైతు భరోసాను, రెండు లక్షల రుణమాఫీ,లాంటి సంక్షేమ పథకాలను మాటలతో దాటవేయకుండా ఆచరణలో వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, దంతాలపల్లి మండల కార్యదర్శి పోలేపాక వెంకన్న, మరిపెడ మండల బాధ్యులు ఎండి రషీద్ బుర్ర సమ్మయ్య తురక రమేష్ కలగూర నాగరాజు అప్పల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ని కలిసిన భూక్యా ప్రవీణ్ నాయక్





### ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు నూతన లోన్ల విషయంలో జాప్యం జరుగుతుంది
### ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాంట్ లోన్లు మంజూరు కావడం లేదు
### ఎస్సీ ఎస్టీ బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ప్రవీణ్ నాయక్
### సానుకూలంగా స్పందించిన ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్
### సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ

బయ్యారం నవంబర్ 16 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కొత్తపేట – గంధంపల్లి గ్రామంలో ఈ రోజు జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేట గంధంపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ మరియు కొంతమంది ఎస్సీ ఎస్టీ నాయకులు ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసి ఏజెన్సీ ప్రాంతం లో నివసించే నిరుద్యోగ యువతీ యువకులకు నూతన లోన్ల మంజూరు చేయడంలో బ్యాంకు మేనేజర్స్ జాప్యం చేస్తున్నారని అలాంటి వారితో మాట్లాడి ఎస్టీ నిరుద్యోగ యువత అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ విషయంపై ఎస్టీ జాతీయ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ఏ బ్యాంకులోనైనా షూరిటీ లేకుండా పది లక్షల వరకు లోన్ మంజూరు చేయాలనీ, మొదట మీరు బ్యాంకులో దరఖాస్తు చేసుకోండి ఎవరైనా జాప్యం చేస్తే నన్ను సంప్రదించాలని తెలిపారు. ఇదొక్కటే కాదు గ్రామంలో ఏదైనా వీధి లైట్స్, సైడ్ కాల్వల ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకుల ఎలాంటి సమస్యలైన నన్ను సంప్రదించండి మీ సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు పుల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, ధార రఘుపతి, బలుసు రాము, సాయి,గట్టు శ్రీను, బుర్ర దుర్గ రావు, ప్రశాంత్, భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాసరి బిక్షపతి

### బిక్షపతి నియామక పత్రాన్ని అందజేసిన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి

పరకాల రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పూర్తి స్థాయి నిర్మాణ కమిటీ సమావేశం వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన గజ్వేల్, ప్రజ్ఞపూర్ గ్రామంలో కల్యాణి గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. అదే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కార్తీక మాసం వనబోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఏఎస్ పరికిపండ్ల నరహరి హాజరై టిఆర్ పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిన వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. హన్మకొండ జిల్లా నుండి పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి నీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది. నా సేవలను గుర్తించి



నాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పదవి బాధ్యతలు కట్టబెట్టిన రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ కి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు బాసాని చంద్రప్రకాశ్ కి మరియు డాక్టర్ చంద మల్లయ్య రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు..

## ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక
### - పాత్రికేయులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు
### - మాట్ల దినేష్ బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్



కమలాపూర్ నవంబర్ 16 మేజర్ న్యూస్ సూర్య :సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే వారే పాత్రికేయులని బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ మాట్ల దినేష్ అన్నారు. పాత్రికేయులందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా రంగంలో అసువులు బాసిన సంపాదకులకు, విలేకరులకు ఘన నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పత్రికా రంగం నాలుగవ స్తంభం అని, ఇది వ్యవస్థ యొక్క లోపాలను సమస్యలను ఎత్తిచూపుతోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారాలను కనుగొనడంలో ప్రభుత్వానికి పత్రికా రంగం సహాయం చేస్తుందని కొనియాడారు. ఈ దేశంలో బాధ్యతయుతమైన విధేయతతో కూడిన పాత్రికేయులు లేకపోతే దేశం అభివృద్ధి చెందదు అన్నారు. కోవిడ్ లాంటి మహమ్మారికి ఎంతోమంది పాత్రికేయులు బలయ్యారని ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు వ్యాధి బారిన పడిన వారికి వైద్య సహాయం కల్పించడం లాక్ డౌన్ సమయంలో పేదలకు ఆహారం సామాజిక సహాయం కల్పించడంలోనూ పాత్రికేయులు ప్రముఖ పాత్ర వహించాలని గుర్తు చేశారు.

## గ్రామ ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు సహకరించాలి
### నడికూడలో 6,143 ఇండ్లు
### సమగ్ర కుటుంబ కుల గణన సర్వేపూర్తి
### సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన
### మండల ప్రత్యేక అధికారి మురళీధర్ రెడ్డి





పరకాల రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్: అపోహలు వద్దు సమగ్ర కుటుంబ కుల గణన సర్వే అధికారులకు గ్రామాల ప్రజలు సహకరించాలి. అని ఇప్పటివరకునడికూడ మండలం లో మొత్తం 11,474 ఇళ్ల కు గాను 6,143 ఇళ్ల సర్వే పూర్తి కావడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి డి మురళీధర్ రెడ్డి తెలిపారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్.మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్‌రెడ్డితో కలిసి మండలంలోని చౌటుపర్తి ముస్తాలపల్లి చర్లపల్లి గ్రామాలలో సమగ్ర సర్వే చేయు విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలో సర్వే 53.54 శాతంఇండ్లు మాత్రమే పూర్తి కావడం జరిగిందని ప్రస్తుతం సర్వే నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే అధికారులకు గ్రామ ప్రజలు సహకరించాలని అపోహలతో కొంతమంది సహకరించకపోవడంతో సర్వే అధికారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు సమాచారం తెలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కరుణ, సాంబశివ రావు, అరుణ్ కుమార్. మరియు సర్వే అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా పాషా



మహబూబాబాద్, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):-మంద కృష్ణ మాదిగ స్థాపించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ నూతన జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎండీ పాషా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ నా మీద నమ్మకముతో ఎన్నికకు సహకరించిన మందకృష్ణ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య, నా ఉద్యమ గురువు ఎంఎస్పి జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య, విహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చలగోల వెంకన్న, ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గుండెపోటుతో ఓరుగంటి సూరయ్య మృతి



ఇనుగుర్తి, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో జీప్ సూరయ్య అనే పేరుతో సుపరిచితుడైన ఓరుగంటి సూరయ్య 58) శనివారం గుండెపోటుతో మరణించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం క్యాబ్ లో భక్తులను వేములవాడకు తీసుకెళ్లిన సూరయ్య రాత్రివేళ తన సొంత వాహనంలో నిద్రిస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడికి భార్య భారతమ్మ,కుమారుడు రంజిత్, కూతురు రూప ఉన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి
## మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



పరకాల రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వేలో గ్రామాలలో ఎన్యుమరేటర్లు తమ ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరియైన సమాచారం ఇవ్వాలని సూచించారు. సహకరించాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం పరకాల మండలం నాగారం, వెంకటాపురం హైబోత్ పల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వే పరిశీలించి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ లకు సలహాలు సూచనలు ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు వారు అడిగిన సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ లు సూపర్వైజర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ శ్రీనివాస్



నెల్లికుదురునవంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనివ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ ఎరువుల దుకాణాలను శనివారం తనిఖీ చేశారు.ఎరువుల దుకాణాలలోని ఎరువులను పిఓఎస్ మిషిన్ ద్వారావిక్రయించాలని అన్నారు.ఎరువుల దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్ లను,బిల్లుబుక్కులను,ఓ ఫాములను పరిశీలించారుఈకార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి ఎస్కే యాస్మిన్ తదితరులు పాల్గొన్నార

# అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు



## రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
## పరకాలసింగల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
## ముఖ్య అతిథులుగా హాజరైన చందుపట్ల రాజిరెడ్డి.కట్కూరి దేవేందర్ రెడ్డి

పరకాల రూరల్ నవంబర్ 16 మేజర్ న్యూస్: అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతన్న పండించిన ప్రతి వరి ధాన్యం గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి 500 రూపాయలు బోనస్ అందజేయడం జరుగుతుందని రైతులను రాజులను చేయాలని లక్ష్యంతో రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నదని పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల సింగల్ విండో సొసైటీ అధ్యక్షులు చందుపట్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల మండలం పోచారం మరియు నాగారం లక్ష్మీపురం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకు వచ్చినప్పుడు వారికి సరైన సమాధానం చెప్పి ధాన్యం నింపడానికి గన్ని సంచులు అందజేయాలని వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని రైతులకు తెలిసేలా సమాధానం చెప్పాలని అన్నారు. తరుగు పేరుతో మోసం చేయకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పరకాల సొసైటీ సింగల్ విండో డైరెక్టర్లు పంచగిరి శ్రీనివాస్.పిట్ట రమేష్.చెరిపల్లి సునీత.శంకర్. కోలే పాక అర్జున్.పోతరాజు సదయ్య .మాచ బోయిన కొమురమ్మ.కూరాకుల పద్మ.నాగుల అశోక్.బుర్రి బిక్షపతి.కోడిపాక కృష్ణంరాజు.మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ.పోచారం మాజీ సర్పంచ్ అశోక్ .పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజయ్య.కాంగ్రెస్ పార్టీ లక్ష్మీపు రం గ్రామ కమిటీ అధ్యక్షులు పుట్టరాజు.మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచ బోయిన రాజు.సొసైటీ కార్యదర్శినాగరాజు.సిబ్బందిరైతులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగులను పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్



## ఉన్న పెన్షన్లు రావు.. కొత్తవి లేనే లేవు..
## రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగ సమాజంపై చిన్న చూపు
## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ

దేవరుప్పుల నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య):దివ్యాంగుల కోసం ప్రకటించిన అన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం చేయూత పింఛన్ల పెంపు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ ధరావత్ స్వామి నాయక్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్ పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్‌దారులను నట్టేట ముంచిందన్నారు. వారితో ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత కాంగ్రెస్ సర్కార్‌కు పెన్షన్‌దారులు కనబడడం లేదన్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటినా దివ్యాంగులకు పెంచిన పెన్షన్లను ఇవ్వలేదని మండిపడ్డారు. వారం రోజుల్లో 10 నెలల చేయూత పెన్షన్‌ను విడుదల చేయాలని, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని గల్లీ నుంచి రాజధాని హైదరాబాద్ వరకు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్వతంత్రంగా కొనసాగిన వికలాంగ మంత్రిత్వ శాఖను వికలాంగ కార్పొరేషన్ ను గాలికొదిలేసారని ప్రభుత్వం వద్ద ఉన్న పెండింగ్ సమస్యల విషయంలో పట్టించుకోకుండా 36 రకాల డిమాండ్లను పరిష్కరించకుండా అర్హులైన వికలాంగులకు లోన్లు వాహన పరికరాలు అందజేయకుండా దివ్యాంగుల 9 వేల కోట్ల బడ్జెట్ ను పక్కదారి పట్టించి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. గ్యారెంటీ ల పేరుతో పింఛన్ 6000 పెంచుతామని దివ్యాంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ వికలాంగ సమాజంపై చిన్నచూపు చూస్తుందని ప్రభుత్వం స్పందించి పింఛన్ 6000 కు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్యాయం చేస్తున్న ప్రభుత్వంపై పోరాటానికి వికలాంగులు సిద్ధం కావాలని కోరారు. వికలాంగుల హక్కుల సాధనకై నవంబర్ 26న చలో హైదరాబాద్ వికలాంగుల విజృంభన మహాసభను సభను విజయవంతం చేసేందుకు నాయకులు శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి దేవరుప్పుల మండల హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ భూక్య యాకూబ్, మండల ఇన్చార్జి ధారావత్ స్వామి నాయక్, మండల కో-ఆర్డినేటర్ మేడ సుధాకర్, కో-కన్వీనర్లు ధారావత్ రవి, ధారావత్ శ్రీను నాయక్, గనుపాక నరసింహా, ధారావత్ నిమ్మ, దస్రు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, ఎం.ఎస్.పి జిల్లా నాయకులు పడమటింటి నరసింహా మాదిగ, యఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు గువ్వల రవి మాదిగ, వి.హెచ్.పి.ఎస్ నాయకులు మేడ సుధాకర్ వి.హెచ్.పి.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ కౌంటర్ అనే పదం పుట్టిందే కడియం శ్రీహరితో



### జాయింట్ సర్వేలు గతంలోనే చేసి పెట్టారు

### ఇనుప రాతి గుట్టలు ప్రభుత్వఆస్తి కాదు అన్నవారికి

### అవగాహన ఉందా

### మీకు డాక్టర్ రాజయ్య ను విమర్శించే స్థాయి ఉందా

ధర్మసాగర్ నవంబర్ 16 (మేజర్ న్యూస్)బీ గత ఎన్నికల్లో బిజెపి నాయకుడు రఘునందన్ రావు ఘనపురం సమావేశంలో మాట్లాడుతూ ఎన్కౌంటర్ అనే పదం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కడియం శ్రీహరి ద్వారానే వచ్చిందని అన్న విషయాన్ని కడియం అనుచరులు మరిచిపోయి మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ నేతలు ఘాటుగా విమర్శించారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శనివారం మండల పార్టీ కోఆర్డినేటర్ లాల్ మహమ్మద్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ యువజన నాయకుడు కమలేష్, ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, నాయకుడు బొడ్డు ప్రభుదాసులు దేవునూర్ మట్టి గుట్టల పై కడియం శ్రీహరి అనుచర్ల ఆగడాలపై తీవ్రంగా విమర్శించారు. దేవునూరు గుట్టలను ప్రభుత్వానివి కావని ఒకరు, కడియం శ్రీహరి మచ్చలేని నాయకుడని మరొకరు, రాజయ్యను మైలేజ్ పెంచుకుంటున్నాడని వచ్చిరాని విమర్శలు చేసిన వారికి ఈ ప్రెస్ మీట్ ద్వారా సమాధానం చెబుతున్నామని నాయకులు అన్నారు. కడియం శ్రీహరికి మచ్చ లేదంటే గెలిచిన పార్టీలో ఉన్నాడా? కడియం శ్రీహరికి మచ్చ లేదంటే ఎంపీ టికెట్ తీసుకొని ప్రచారం చేసి పార్టీ మారడం ఎందుకు? గణపురం నియోజకవర్గం లో తన హయాంలో ఎన్కౌంటర్లు జరిగాయి? ఇలాంటివి అనేక ప్రశ్నలు ఉన్నాయని వారు అన్నారు. కడియం శ్రీహరి కి వత్తాసు పలికే కడియం అనుచరులు అదే ముప్పారం, నారాయణగిరి ,దేవునూర్ గ్రామాల్లో గుట్టల భూములపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నారా అని వారు ప్రశ్నించారు. నాటి ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తే కడియం శ్రీహరిని రైతులు ఎందుకు కలుస్తారు అన్న ప్రశ్నలపై బిఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. మీ చేతుల్లో పట్టుకున్న తెలంగాణ పాస్ బుక్కులు ఎక్కడివి, అప్పటి ఎమ్మెల్యే వద్దంటే పుస్తకాలు మీకు వచ్చేటివా, నాకు మూడు ఎకరాలు ఉంది అంటున్నా ఎన్నారై 18 ఎకరాల భూమిని ఎలా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నాడు, అంటూ అనేక ప్రశ్నలు సంధించారు. గతంలో పనిచేసిన ఐఏఎస్ అధికారి వాకటి కరుణ, మరొక ఐఏసి అధికారి కాటా ఆమ్రపాలి, ధర్మసాగర్ ఎమ్మార్వో పనిచేస్తూ పదోన్నతి పొందిన ఆర్డీవో వాసు చంద్రుల కంటే మీకు ఎక్కువగా తెలుసా వారి హయాంలోనే జాయింట్ సర్వే నిర్వహించి హద్దులు పెట్టడం జరిగిందన్న విషయాన్ని నేతలు మర్చిపోరాదని అన్నారు. ఫారెస్ట్ అధికారులు సదరు నేతలకు అడ్డం పడకపోతే ఇప్పటికే వెంచర్లు వెలిసేటివని వారు అన్నారు. కడియం శ్రీహరిని మావోయిస్టు పార్టీ నేతలు దళిత దొర అని ఎందుకు అన్నారో తెలుసా అని ప్రశ్నించారు.అన్నలను ఏమి ఇచ్చి ఒప్పించుకున్నావో ఈ ప్రాంత ప్రజలకు అందరికీ తెలుసు అని నాయకులు విమర్శించారు. కడియం శ్రీహరి తొత్తులంతా రాజయ్య పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని వారు హెచ్చరించారు. మీ మచ్చ లేని నాయకులు పార్టీ మారితే ప్రజా నేత అయిన రాజయ్య పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్యే గిరికి రాజీనామా చేసి కడియం శ్రీహరిని ఓడించింది నిజం కాదా అని వారు తీవ్ర పదజాలంతా విమర్శించారు. మరో మారు నియోజకవర్గంలో తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య పై విమర్శలు గురి చేస్తే తీవ్ర పరిణామాలు కడియం శ్రీహరి అనుచరులకు ఎదుర్కోవాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలని వారు అన్నారు. కడియం శ్రీహరి గెలిచిన నాటి నుండి నేటి వరకు ఎలాంటి అభివృద్ధి చేశారో ముప్పారంలో నారాయణగిరి, ధర్మసాగర్ లో కూర్చుందామ లేకపోతే స్టేషన్ ఘనపురం నియోజకవర్గ కేంద్రంలో కూర్చుందామా మీ నాయకులు వస్తే మేమంతా సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై చర్చించడానికి మీరంతా సిద్ధంగా ఉన్నారా అని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశానికి లాల్ మొహమ్మద్ అధ్యక్షత వహించగా సర్పంచ్ ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సోంపల్లి కరుణాకర్, బొడ్డు ప్రభుదాస్, మాజీ కోఆప్షన్ సభ్యురాలు జుబేదా లాల్ మొహమ్మద్, లక్క శ్రీనివాస్, దంతూరి బాలరాజు, కందుకూరి కరుణాకర్, కందుకూరి విజయ్, బొక్క దయాకర్, మాచర్ల సుదర్శన్,, తోకల లక్ష్మి, శాతబోయిన రమేష్, మరిపెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలకు దారి చూపేవే మహాసభలు

### ఘనంగా డోర్నకల్ లో జిల్లా 3వ మహాసభలు

### ప్రారంభ ఉపన్యాసకులు సిపిఎం

### రాష్ట్ర కార్యవర్గసభ్యులు వీరయ్య

డోర్నకల్ నవంబర్ 16: మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి గత రెండు సంవత్సరాల నుంచి నిర్వహించినటువంటి ప్రజా ఉద్యమాలు నివృత్తి చేసుకొని భవిష్యత్తు పోరాటాలు నిర్మించడానికి సిపిఎం పార్టీ మహాసభలు నిర్వహిస్తుందని అటువంటి మహాసభలు జయప్రదానికి పార్టీ శ్రేణులు సిద్ధమై కమ్యూనిస్టు ఉద్యమాల పట్ల ప్రజలకు విశ్వాసం కలిగించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య అన్నారు.డోర్నకల్ మండలం లో సిపిఎం జిల్లా 3వ మహాసభలు నిర్వహించడం జరిగింది వీరయ్య ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారుసిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల.శ్రీనివాస్ అధ్యక్షతన ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతున్నాయి.ముఖ్యఅతిథిగా కేంద్ర ^మిటీ నాగయ్య,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు.భాస్కర్
మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని పేద ప్రజల పక్షాన నిలబడి తమ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసేది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలన్నారు. దేశంలో కార్మికవర్గం రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టుపార్టీ బలోపేతం జరగాలన్నారు అందుకోసం పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలనాతో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు.కార్మికులు వారు పనిచేస్తున్న కంపెనీలలో ఉద్యోగభద్రత లేక కనీస వేతనం అమలుగాక ఇబ్బందులకు



గురవుతున్నారన్నారు.గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ కాలంలో మానవ హక్కులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు.సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి మునుముందు రానున్న కాలంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, డోర్నకల్ మండలంలోని అన్ని గ్రామాల సిపిఎం పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులకు తీసిపోరు

### 1971 బ్యాచ్ పూర్వ విద్యార్థుల వితరణ







ధర్మసాగర్ నవంబర్ 16 (మేజర్ న్యూస్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా చదువుల్లో రాణిస్తున్నారని 1971 పూర్వ విద్యార్థులు అన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ నందు పూర్వ విద్యార్థులు శనివారం ప్రస్తుత విద్యార్థులకు షూస్ వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులుదేశించి పూర్వ విద్యార్థి రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కేదారి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఎలు కుర్తి గ్రామంలో పుట్టి పెరిగి ఈ పాఠశాలలో చదువుకొని తాను ఒక డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపల్ గా పనిచేశానని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో కష్టపడతారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ధర్మసాగర్ ప్రభుత్వ బాలల పాఠశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. పేదరికం చదువులకు అడ్డురాదన్న విషయాన్ని గుర్తుంచుకుంటే సరిపోతుందని అన్నారు. తన కుటుంబం పేదరికం నుండి తనను చదివిపించారని విద్యార్థులు చదివితే తల్లిదండ్రులు కష్టపడి చదివించడానికి సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షుడు వహించగా పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు కిరణ్మయి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు ప్రస్తా విద్యార్థులంతా పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత ,పద్మజ, రాజమ్మ కృష్ణ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నెల్లికుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులుకాసం రంజిత్ రెడ్డిజన్మదిన వేడుకలనుమండల కేంద్రంలోని అమూల్య గార్డెన్స్ లో శనివారం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుసత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రంజిత్ రెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు.అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలుకృషి చేస్తామనిఅన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు తనపై చూపిస్తున్న అభిమానానికి ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మాజీవైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు రామారావు,మౌనేందర్,పులి వెంకన్న,గుండ్లపెల్లి యాకయ్య,ఇట్టే దేవేందర్ రెడ్డి,రావులసతీష్,సారంపెల్లివెంకట్ రెడ్డి పెరుమాండ్ల సమరం,వడ్డెబోయిన బాబురావు,నెలకుర్తి వెంకటరెడ్డి,ఆకుతోట సంతోష్,పెరుమాండ్ల మురళి,శంకర్,బొల్లు లింగమూర్తి,బూతరాజు శ్రీను,డాక్టర్ వెంకటేశ్వర్లుతదితరులు ఉన్నారు.

## డిఏవో ఆదేశాలతో పంట క్షేత్రాలను పరిశీలించిన ఆర్ఏఆర్ ఎస్ శాస్త్రవేత్త

### స్క్వేర్ మీటర్ కొలతలతో వరి గొలుసుల సేకరణ



శాయంపేట, నవంబర్ 16, ( సూర్య న్యూస్ ) : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు పండించిన జైశ్రీరామ్ గోల్డ్ వరి పంట క్షేత్రాలను ఆర్ఏఆర్ఎస్ వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.వెంకన్న శనివారం సందర్శించి పరిశీలించారు. శాయంపేట సాయి ఫర్టిలైజర్ లో యశోద కంపెనీకి చెందిన జైశ్రీరామ్ గోల్డ్ వరి విత్తనాలను హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు కొనుగోలు చేసి పంట సాగు చేశారు.జైశ్రీరామ్ గోల్డ్ వరి విత్తనాలలో కల్తీ విత్తనాల వల్ల పంట నష్టపోయామని నవంబర్ 8న మండల వ్యవసాయ అధికారి గంగాజనులకు ఫిర్యాదు ఇవ్వడంతో, ఆమె జిల్లా వ్యవసాయ అధికారికి లేఖ రాశారు. డిఏవో ఆదేశాల మేరకు ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న, తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ సీడ్ ఆఫీసర్ పి.నవ్యక్, జిల్లా ఏఓ టెక్నికల్ శ్రీధర్, ఏవో గంగా జమున, ఎస్ఐ సిహెచ్ ప్రమోద్ కుమార్ లు రైతుల సమక్షంలో అంత క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. రైతులు ఏ పద్ధతిలో పంట సాగు చేశారో వివరాలను అడిగి తెలుసుకోగా వెదజల్లే పద్ధతిలో పంట సాగు చేశామని రైతులు తెలిపారు. మారజోడి నిరంజన్ రావు, రాయరాకుల మొగిలి తో పాటు మరి కొంతమంది రైతులు పంట క్షేత్రాలను పరిశీలించి పంట క్షేత్రం నుండి స్క్వేర్ మీటర్ కొలత చొప్పున గొలుసులను సేకరించారు. మంచి విత్తనాల గొలుసులతోపాటు, కల్తీ విత్తనాల గొలుసులను లెక్కించి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త వెంకన్న మాట్లాడుతూ డిఏవో ఆదేశాల మేరకు పంట క్షేత్రాలను పరిశీలించామని, వివిధ దశల్లో పొలాలు ఉన్నట్లు తెలిపారు. మీటర్ స్క్వేర్ కొలత ఆధారంగా సీడ్స్ సేకరించామని పరిమితి స్థాయి లెక్క కట్టి వారం రోజుల్లో నివేదికల జిల్లా వ్యవసాయ అధికారికి అందజేస్తామని అన్నారు. నివేదిక ఆధారంగా డిఏవో చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# రైతులను రారాజును చేయడమే నూజివీడు సీడ్స్ వారి లక్ష్యం



### నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం తోనే రైతులకు అధిక దిగుబడి

### -నూజివీడు సీడ్స్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్




కొత్తగూడ నవంబర్ 16 (మేజర్ న్యూస్ (సూర్య)రైతులను రారాజు గా తీర్చిదిద్దడమే -నూజివీడు సీడ్స్ లక్ష్యం అని,నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడంతోనే రైతులకు దిగుబడి- ఎక్కువ వస్తుందని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏ ఎస్ ఎమ్ మురళీమోహన్ అన్నారు. శనివారం రోజున మండలంలోని గుంజేడు గ్రామానికి చెందిన భూక్య భద్రు అనే రైతు పొలం లో వేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి వంగడం పై నూజివీడు సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు హాజరైన ఏ ఎస్ ఎం మురళీమోహన్ మాట్లాడుతూ రైతులు అన్ని విధాల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి లాభాలను పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడంతోనే సాధ్యమని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం రైతు వేసిన సంధ్య వరి వంగడంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యొక్క సంధ్య వరి వంగడం ఎటువంటి తెగుళ్ళకైనా తట్టుకుంటుందని, ఇతర రకాలతో పోల్చుకుంటే ఈ యొక్క సంధ్య వరి వంగడం అధిక గింజలను,అధిక బరువు ను కలిగి ఉంటుందని అన్నారు. నూజివీడు సీడ్స్ కంపెనీ గత యాభై సంవత్సరాల నుండి రైతులకు మేలైన విత్తనాలను అందిస్తున్నదని ఈ యొక్క విత్తనాలను వేసిన రైతులు అధిక లాభాలను పొందుతున్నారని అన్నారు. కావున రైతులు అంత కూడా అధిక దిగుబడి పొందాలంటే నూజివీడు సీడ్స్ వారి నాణ్యమైన మేలైన విత్తనాలతోనే సాధ్యమని అన్నారు.ఈ యొక్క రైతు క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ సేల్స్ ఆఫీసర్ పి.నాగరాజు కొత్తగూడ టీ ఎఫ్ ఏ రాజ్ కూమార్, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగలకు అందుబాటులో తాళం చేతులు పెట్టొద్దు

### మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య



కేసముద్రం,నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):ఇంటి నుండి బయటకి వెళ్లేటప్పుడు తాళం చేతులు వెంట తీసుకువెళ్లాలని,ఇంటి దగ్గరే తాళం చేతులు ఉంచడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు. కేసముద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ మురళీధర్ రాజ్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ సర్వయ్య మాట్లాడుతూ.. విలువైన ఆభరణాలు,నగదు, ముఖ్యమైన పత్రాలు ఇళ్లల్లో, బీరువాలో పెట్టి ఇంటి నుండి బయటకు వెళ్లే సందర్భంలో తాళం వేసి అట్టి తాళం చెవిని ఇంటి గుమ్మం పై భాగాన,చుట్టూ ప్రక్కల ఇంటి ఆవరణంలో పెట్టరాదని,తాళం చేతులు వెంట తీసుకుని వెళ్లాలని సూచించారు.తాళం చేతులు ఇంటి ఆవరణంలో అందుబాటులో ఉండడం వల్ల దొంగలకు దొంగతనాలు సులభంగా చేయడానికి వీలవు తుందని తెలిపారు.అలాగే బీరువాలో విలువైన వస్తువులు,బంగారం, నగదు, ఉంచి అట్టి బీరువా తాళం చేతులు మంచం పరుపు క్రింద,తల దిండ్ల క్రింద, అందుబాటులో ఉంచవద్దని అలా ఉంచిన యెడల దొంగలు ఇంట్లో జొరబడితే సులభంగా చోరీకి గురవుతారని తెలిపారు.ఇంటి తాళాలు, బీరువా తాళాలు తమ వెంట తీసుకువెళ్లడం వల్ల దొంగ తనాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని సీఐ సర్వయ్య తెలిపారు. అలాగే ప్రయాణంలో ఆభరణాలు సంచులలో బ్యాగులలో ఉంచవద్దని, విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు.సుదూర ప్రాంతాలకు ,యాత్రలకు వెళ్లేటప్పుడు ఇంటి చుట్టుపక్కల వారిని అప్పుడప్పుడు ఇంటి వైపు గమనించాలని చెప్పి వెళ్లాలని సీఐ సర్వయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



కేసముద్రం, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):లయన్స్ క్లబ్ జిల్లా కో ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో కేసముద్రం విలేజ్ లోని 30 మంది పేద వృద్ధులకు కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దుప్పట్లు తీసుకున్నవారు చలికాలం సమయంలో తమకు దుప్పట్లు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి, కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జెడ్ సి చిర్ర యాకాంతం గౌడ్, ఎర్నం శ్రీరాములు, క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి, ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు బెజ్జం ప్రేమ్ కుమార్, మారం సమ్మిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సట్ల శివ భరత్,దాసరి అశోక్, పరాంకుశం శ్రీహరి, మడిపెద్ది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సహ చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలి



వర్ధన్నపేట. 16నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):వర్ధన్నపేట నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు ఎద్దు రాహుల్ డిమాండ్ చేశారు.శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 బోర్డులను ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఎద్దు రాహుల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా రాహుల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్దమైన సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని,గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని అదేవిదంగా కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు.సమాచార హక్కు చట్టం -2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాపరమైన అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మన్,దినేష్, రమేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, నవంబర్16,(గ్రూప్ 3,పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో తేది.18.11.2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులకు,సిబ్బంది గ్రూప్ 3 ,పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరన్నారు.కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు

## 'బెస్ట్ అవైలబుల్ స్కీం' బకాయిలు విడుదల చేయాలి

### ఎల్ హెచ్ పీ ఎస్ జిల్లా నాయకులు రాంజీ నాయక్



కేసముద్రం, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలో సోషల్‌వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్అవైలబుల్ స్కీం కింద కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఎస్సి,ఎస్టి విద్యార్థులకు రెండేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు విద్యకుదూరమయ్యే ప్రమాదం ఉందని,వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఎల్ హెచ్ పీ ఎస్ జిల్లా నాయకులు గుగులోత్ రాంజీ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భగా రాంజీ నాయక్ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూరాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమశాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 9వేల మంది ఎస్సీ పిల్లలు, 6వేలమంది ఎస్టీ పిల్లలు చదువుకుంటున్నారని, ఎస్సి,ఎస్టి విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలనే దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించాలనితీసుకొచ్చిన ఈ స్కీం ద్వారా వేలాదిమంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా దళిత, గిరిజన విద్యార్థుల పట్ల తీవ్రవివక్ష పాటిస్తున్నదని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోగా ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్లలకు వసతి, భోజనాలు పెట్టలేకపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రభుత్వం నుండి బకాయిలనువెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలనీ ఈసందర్భంగా రాంజీ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

కేసముద్రం, నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య):రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మండలంలోని పెనుగొండ గ్రామంలో ధన్నసరి సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ రంగారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డాక్టర్ భూక్య మురళి నాయక్ విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ సాధారణ పరిధాన్యానికి క్వింటాల్ కు కనీసం మద్దతు ధర రూ. 2300 గా నిర్ణయించడం జరిగిందని, అదేవిధంగా సన్న రకం వరి ధాన్యానికి 2,320 తో పాటుగా 500 బోనస్ తో కలుపుకొని , రూ.2820 చేసినందున ప్రతి రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రైతు సోదరులు ధాన్యం కొనుగోలు సెంటర్ కు ధాన్యం తీసుకొచ్చే ముందు,ధాన్యాన్ని వరి పంట క్షేత్రాల వద్దనే ఆరబోసుకొని మట్టి పెల్లలు, చెత్తా చెదారం లేకుండా 17శాతం లోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని, కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ వాన కాలంలో 95శాతం రైతులు సన్న ధాన్యాన్ని సాగు చేశారని అన్నారు. వర్షాకాలం సీజన్ కాబట్టి ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ సీట్లు, మాయిశ్చర్ మిషన్లు,గన్ని బ్యాగులు తగినన్ని అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిరోజు సెంటర్ ఇంచార్జి, అరైవల్ రిజిస్టర్ ప్రాపర్ గా మెయింటైన్ చేయాలని, ప్రతిరోజు తేమ శాతాన్ని చెక్ చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోల్లు చేపట్టాలని,ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలగకుండా, ట్రాన్స్పోర్టేషన్ చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ధన్నసరి, కేసముద్రం సింగిల్ విండో లా వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు,అంబటి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు ఎండి అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, నాయకులు బండారు వెంకన్న, కదిరె సురేందర్, బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య,కాలే కట్టయ్య, తహసిల్దార్ ఎర్రయ్య ,మండల వ్యవసాయ అధికారి వెంకన్న,సొసైటీ,జిల్లా సహకార సంఘం అధికారి అజయ్, పిఎసిఎస్ సీఈవోలు మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి,నాయకులు పాల్గొన్నారు.

**అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు...**

కేసముద్రం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మురళి నాయక్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి చల్లని చూపులు మానుకోట పార్లమెంట్ ప్రజలందరిపై ఉండాలి



ఎంపీ పోరిక బలరాం నాయక్

### అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్

కేసముద్రం,నవంబర్ 16, మేజర్ న్యూస్ (సూర్య)ఆ అయ్యప్ప స్వామి చల్లని చూపులు మానుకోట పార్లమెంటు ప్రజలందరిపై ఉండాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆకాంక్షించారు.కేసముద్రం మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి ఆలయాన్ని శనివారం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసముద్రం మండల ప్రజలందరు స్వామివారి ఆశీస్సులతో సుభిక్షంగా వర్ధిల్లాలని, వారికి ఎలాంటి కష్టాలు రాకుండా స్వామి చూడాలని కోరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల ద్వారా రూ. 25 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ వెంట కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, పెరుమాండ్ల ఎల్లా గౌడ్,తరాల సుధాకర్, ఎండి తజోద్దీన్, ఎండి నవాజ్ అహ్మద్, బాదావత్ శంకర్, బాదావత్ సుమన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, బేలియ నాయక్, నరేటి కొమరయ్య, బానోత్ నరేష్, బోడ విక్కిపిల్లి రమేష్, గుంటి రామచందర్,సట్ల అజయ్, బధ్య,అరుణ్,అభి, యశ్వంత్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# సాయం చేసే తత్వం అతి కొద్ది మందికే సాధ్యం

### బీహార్ కూలీల బాధను చూడలేక దుప్పట్లు పంపిణీ

### శ్రీ అనంతరామ రైస్ ఇండస్ట్రీస్ యజమాన్యం

దేవరుప్పుల నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య):సహాయం అందజేసి అండగా నిలబడితే దాని విలువ జీవితాంతం.. అందుకే కష్టాల్లో ఉన్నవారికి బాసటగా నిలిచిన వారు దేవుళ్లుగా కనిపిస్తారు. సాయం చేసే తత్వం అతి కొద్ది మందికే సాధ్యం. ఎదుటి వ్యక్తుల బాధను తమ కష్టంగా భావించే గొప్ప మనసు కావాలి. ఉన్నదాంట్లో కొంత అందించి అండగా నిలిచే హృదయం ఉండాలి. అలాంటి కోవకు చెందిన వారే శ్రీ అనంతరామ రైస్ ఇండస్ట్రీస్ యజమాన్యం. శనివారం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శ్రీ అనంతరామ రైస్ ఇండస్ట్రీస్ యజమాన్యం బుక్క రామయ్య - అనంతలక్ష్మి దంపతులు వారి కుమారులు బుక్క సత్యనారాయణ, బుక్క శ్రీధర్ లు కార్తీక పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని శనివారం తమ రైస్ ఇండస్ట్రీస్ లో



పనిచేస్తున్న బీహార్ కూలీలకు ప్రస్తుతం చలికాలం సమీపించిన తరుణంలో వారి ఇబ్బందులను గుర్తించి 32 మంది కూలీలకు దుప్పట్లు పంపిణీ చేసి సేవా గుణాన్ని చాటుకున్నారు. దుప్పట్లు అందుకోవడంతో బీహార్ కూలీలు రైస్ ఇండస్ట్రీస్ యజమాన్యానికి హృదయపూర్వక సంతోషాన్ని కృతజ్ఞతలు తెలిపారు.

## కరెంటు షాక్ తగిలి వ్యక్తి మృతి



పెద్ద వంగర  నవంబర్11 సూర్య మేజర్ న్యూస్పెద్ద వంగర మండలం గుగులోతు శ్రీను తండ్రి భీమ్లా లచ్చిరాం తండా వద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇతను ఈరోజు మధ్యాహ్నం చెరువు దగ్గర కరెంటు సహాయంతో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు అట్టి కరెంటు తీగ తన ఎడమ చేతికి తగలడంతో అక్కడికక్కడ గుంతలో పడి మరణించాడు ఇతని మరణం పై ఇలాంటి అనుమానం లేదని తన భార్య గుగులోతు శాంతమ్మ భర్త శ్రీను తెలపడం జరిగింది పెద్దవంగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది

### కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్ట పడ్డ కార్యకర్తలకు గుర్తింపు కరువు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర అశోక్ గౌడ్



వర్దన్నపేట,16నవంబర్(మేజర్ న్యూస్ సూర్య)కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నేడు కనీస గుర్తింపు గౌరవం లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూర అశోక్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా పది సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని అలాంటి కార్యకర్తలను విస్మరించడం దారుణమన్నారు.వేరే పార్టీలో ఉంటూ తాము కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు పోతుంటే తమని చూసి నవ్వుకున్న వారు నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని తెలిసి ఆ స్థాయి, ఈ స్థాయి నాయకులమని చెప్పుకొని పార్టీలో చేరి పెత్తనం చెలాయిస్తున్న కొంతమంది నాయకుల వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండిపడ్డారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం కోసం ఎమ్మెల్యేను గెలిపించుకోవడం కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు అనేది లేకుండా కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇవ్వకుండా ఎప్పటి నుండో పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల మనోభావాలను అర్థం చేసుకొని స్థానిక ఎమ్మెల్యే ఆలోచించి వారికి పదవులు ఇవ్వాలని కోరారు.

### మున్సిపల్ కమిషనర్ ను కలిసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం నేతలు



వర్ధన్నపేట,నవంబర్16(మేజర్ న్యూస్ సూర్య,):వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్ ను మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో ఇటీవలే పురపాలక సంఘం కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుదీర్ కుమార్ ను మాస్ నాయకులు మిద్దెపాక రవీందర్,జన్ను రాములు,మారేపల్లి ఎల్లయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రోల్ అబ్జర్వర్



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 16,మేజర్ న్యూస్(సూర్య):2025 సంవత్సరానికి సంబంధించిన ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బాగంగా పర్యవేక్షించడానికి జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 118,119 పోలింగ్ కేంద్రాలను ఆరోగ్య శాఖ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జనగామ జిల్లా రోల్ అబ్జర్వర్ ఆయిషా  మస్రత్ ఖానమ్ ఐఏ ఎస్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఖానమ్, బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం లో అందిన క్లెయిమ్స్ అండ్ అభ్యంతరాలు పరిశీలించారు. 1.1.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు చేయించాలని ఆమె బీఎల్వో లకు సూచించారు. అదేవిధంగా వారు క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించేటప్పుడు ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అందించిన మార్గదర్శకాలను అనుసరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో,తహసిల్దార్లు అన్ని రాజకీయ పార్టీలతో కలిసి సక్రమమైన, సమగ్ర ఎన్నికల రోల్ నిర్వహణ కోసం సహకరించవలసిందిగా ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు.ఏవిధంగా చదువుతున్నారు అనే విషయంపై విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో డిఎస్ వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వినీత్,ఆర్ఐ రవీందర్, ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్ కుమార్, ఉపాధ్యాయులు బండారి శ్రీకాంత్,బి. రవికుమార్,పీడి వంచ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు ప్రభుత్వ కొలువులు సాధించిన వర్ధన్నపేట యువకుడు

### పోలీస్ కానిస్టేబుల్ ట్రైనింగ్ చేస్తూ గ్రూప్ 4 ఫలితాల్లో ఉద్యోగం

### జంబారపు అజయ్ కి పట్టణ ప్రజల అభినందనలు



వర్ధన్నపేట. 16నవంబర్(మేజర్ న్యూస్ సూర్య):-నేటి పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటేనే ఎంతో కష్టతరమైన రోజుల్లో వర్ధన్నపేట పట్టణానికి చెందిన జంబారపు అజయ్ కానిస్టేబుల్ ఉద్యోగంతో పాటు గ్రూప్ 4 ఉద్యోగం సాధించి అందరిని ఆశ్చర్యపరిచాడు.వర్దన్నపేట పట్టణానికి చెందిన జంబారపు శ్రీనివాస్-కవిత దంపతుల పెద్ద కుమారుడు అజయ్ ఇటీవలే విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో కమర్షియల్ టాక్స్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు.అంతకు ముందు జరిగిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించాడు.బాల్యం నుండే చదువులో చాలా చురుగ్గా ఉండే అజయ్ వర్దన్నపేట పట్టణంలోని శ్రీ అరబిందో పాఠశాలలో ప్రాథమిక విద్య నుండి 10వ తరగతి వరకు చదివి,పదవ తరగతిలో పాఠశాలలో టాపర్ గా నిలిచి తన ప్రతిభను చాటాడు.ఇక ఇంటర్మీడియట్ హన్మకొండలోని ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేసి,డిగ్రీ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సీటు సాధించి వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.పై చదువుల నిమిత్తం హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో సీటు కోసం జరిగిన ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో సీటు సాధించి పీజీ చేస్తూనే ప్రభుత్వం ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యాడు.చిన్నప్పటి నుండి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే తపన పట్టుదలతో ఉన్న అజయ్ అందుకు తగ్గట్టుగానే కోచింగ్ తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతూ వచ్చాడు.తన చదువుకు తగ్గట్టు రెండు ప్రభుత్వ కొలువులు సాధించి ఔరా అనిపించాడు. తండ్రి కుల వృత్తి అయిన మంగలి వృత్తి చేస్తూ,తల్లి కూలీ పనులకు వెళ్తూ ఇద్దరు కుమారులు ఉన్నతంగా ఎదగాలని తపిస్తూ వారిని బాగా చదివించారు.వాళ్ళ ఆశలు నెరవేర్చే విధంగా పెద్ద కుమారుడు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల అజయ్ తల్లిదండ్రుల ఆనందాలకు అవధులు లేకుండా పోయింది.తమ పట్టణానికి చెందిన యువకుడు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల అజయ్ స్నేహితులతో పాటు పట్టణ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం పోలీస్ ట్రైనింగ్ క్యాంప్ లో కానిస్టేబుల్ ట్రైనింగ్ లో ఉన్నాడు.

# శాసన మండలి డిప్యూటీ చైర్మన్ కు చొప్పరి సోమయ్య శుభాకాంక్షలు



వర్దన్నపేట.నవంబర్16(మేజర్ న్యూస్ సూర్య):-తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వరంగల్ జిల్లా చీపు ప్రమోటర్ చొప్పరి సోమయ్య శుభాకాంక్షలు తెలిపారు.67వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా,న్యూజిలాండ్, జపాన్,సౌత్ కొరియా,నాలుగు దేశాలలో విజయవంతంగా పర్యటించి శనివారం రాత్రి హైదరాబాదుకు చేరుకున్న సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ కు ముదిరాజ్ మహా సభ నాయకులు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు.

## కారును అజాగ్రత్తగా నడపడం వలన పలువురికి గాయాలు





పెద్ద వంగర నవంబర్ 11సూర్య మెజార్ న్యూస్పెద్ద వంగర మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో కారు డ్రైవర్ ఆ జాగ్రత్త వల్ల బైక్ ఢీకొని తర్వాత ట్రాక్టర్ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ రెండు ముక్కలైంది బైక్ మీద వెళ్తున్న వారికి మరియు ట్రాక్టర్ డ్రైవర్ కి గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు స్థానికుల కథనం ప్రకారం కారు డ్రైవర్ ఆ జాగ్రత్త వల్ల ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు

## ఇద్దరి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

చెన్నారావుపేట నవంబర్ 16 (సూర్య మేజర్ న్యూస్): ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నెక్కొండ సిఐ చంద్రమోహన్ శనివారం తెలిపారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నోడ్యూ సర్టిఫికెట్ల విషయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ను సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్ లు కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచినందుకు గోపాల్ నాయక్ శనివారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు ఇద్దరి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు సిఐ చంద్రమోహన్ తెలిపారు.

## రంజిత్ రెడ్డితో కేక్ కట్ చేయించిన ఎమ్మెల్యే మురళి నాయక్



నెల్లి కుదురు నవంబర్ 16 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకాసం రంజిత్ రెడ్డిజన్మదిన వేడుకలుశనివారం రామన్నగూడెం గ్రామంలోని ఆయన స్వగృహంలోరంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలలో ముఖ్యఅతిథి గాఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొనిరంజిత్ రెడ్డి తో కేక్ కట్ చేయించిజన్మదిన వేడుకలను నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకిఎనలేని కృషి చేశారని,తను ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండుల నాయకులు పాల్గొన్నారు.

# జీడికల్ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తా



**జీడికల్ దేవస్థానానికి పూర్వ వైభవం తెప్పిస్తా**
**భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తా**
**శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఉచిత భోజనం వసతి కల్పిస్తా**
**తాత్కాలిక మరమ్మత్తులు తోపాటు శాశ్వత పనులను కూడా చేపడుతున్నా**
**ప్రస్తుతం 50 లక్షలతో విద్యుత్తు, త్రాగునీరు, రహదారుల సౌకర్యాలు చేపడుతున్నాం**
**- స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**

దేవరుప్పుల నవంబర్ 16 (మేజర్ న్యూస్ సూర్య):లింగాల గణపురం మండలంలోని జీడికల్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లను స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి శనివారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈనెల 19 స్వామివారి ఎదుర్కోలు, 20వ తేదీన స్వామి వారి కళ్యాణ మహోత్సవం 21 వ తేదీన రథోత్సవం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఆ యా తేదీలలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ను పురస్కరించుకొని గుట్టపై ఉన్న గుండంను, కళ్యాణం కొరకు చేపట్టిన ఏర్పాట్లను, భక్తుల కోసం నిర్మించిన చలువ పందిళ్లను, పార్కింగ్ ప్రదేశాలను, లైటింగ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్తు అభివృద్ధి పనులను సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో గోపి రామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. జీడికల్లు దేవస్థానం ఎంతో ప్రాశస్త్యం గలదని, గతంలో యాదగిరి గుట్ట కంటే జీడికల్లు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంకు భక్తులు అధికంగా వచ్చే వారన్నారు. జీడికల్లు దేవస్థానం ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సత్రాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని, ఉచిత భోజన వసతికి కృషి చేస్తానన్నారు. ఆలయ పరిసరాలను తీర్చిదిద్దుతానని, అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తానన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏసీపీ బీమ్ శర్మ, ఇన్చార్జి తహశీల్దారు ఆండాలు, డిపిఓ స్వరూప, ఎస్ఈ ఎలక్ట్రిసిటీ వేణు మాధవ్, పంచాయతీరాజ్ డిఈ రవీందర్, దేవాలయ ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.





# పుస్తక పఠనం ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యం






**ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం పెంపొందించుకోవాలి**
**రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్**
**నవచేతన పుస్తక ప్రదర్శనను సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్**

హనుమకొండ ప్రతినిధి ,నవంబర్ 16, మేజర్ న్యూస్ సూర్య ,పుస్తక పఠనం ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ అన్నారు శనివారం జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ అశోక కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవ చేతన పుస్తక ప్రదర్శనను శనివారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సుంకిరెడ్డి నారాయణ రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ రచించిన 'చెదిరిన స్వప్నం రాజీవ్' పుస్తకాన్ని జయశంకర్ తో కలిసి విడుదల చేశారు. అనంతరం గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం పెంపొందించు కోవాలని అన్నారు. ప్రతి సంవత్సరం నవచేతన సంస్థ హనుమకొండలో పుస్తక ప్రదర్శనను నిర్వహించడం, ఎంతోమంది ప్రముఖుల రచనలను అందుబాటులో ఉంచడం అభినందించ దగిన విషయమని అన్నారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జరుగనున్న పుస్తక ప్రదర్శనలో అన్ని రకాల పుస్తకాలపై 10 నుండి 30 శాతం ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యాసంస్థలు, గ్రంథాలయాలు, పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, న్యాయవాది ఏరుకొండ జయశంకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, సిబ్బంది తాండూరు గోపి, అకినపల్లి రమేశ్, టి. సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.